ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HV3 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones: 74212, 7434

సంపుటి 15
సంచిక 153

విజయవాడ, డిసెంబరు 5, 1974 గురువారం

6 పేజీలు
25 పైసలు

123211

22 కోట్ల దరిద్రనారాయణులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 — భారత దేశంలోని జనాభాలో 40 శాతం అంటే 22 కోట్లమంది ప్రజలు అతి నికృష్టమైన దారిద్ర్య స్థితిలోవున్నారు. దీరిసంఖ్య కేరళలో అత్యధికంగావున్నది. తరువాత స్థానం ఒరిస్సాది. దరిద్రుల సంఖ్య తమిళనాడులో 52.1 శాతం కాగా ఆంధ్రప్రదేశ్‌లో 50.1 శాతం, కర్నాటకలో 49.6 శాతం వున్నదని నేడు లోకసభలో ప్లానింగ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా తెలియజేశారు

ఉష్ణవాయువుద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 4 — ఉష్ణవాయువునుంచి నేరుగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే ప్రయోగాత్మక విద్యుత్ కేంద్రం సోవియట్ యూనియన్‌లో పనిచేయడం ప్రారంభించినట్టు ఎ. పి. ఎన్. వార్తాసంస్థ తెలియచేసింది. ఇటువంటి కేంద్రం ఏర్పాటుచేయడం ప్రపంచంలో యిదే మొదటి పర్యాయం.

బొగ్గు ఉష్ణవాయువునుంచి విద్యుచ్ఛక్తి నేరుగా తయారు చేయవచ్చు విస్తృతంగా బొగ్గు నిల్వలు ఉన్న భారత దేశంలో ఈ సాంకేతిక పద్ధతిని ఉపయోగించవచ్చు. ఈ రంగంలో భారత దేశం, సోవియట్ యూనియన్ సంయుక్తంగా పరిశోధన జరుపుతున్నాయి.

రైల్వేల మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాపై శ్రీ బాజ్‌పాయ్‌చే హక్కుల తీర్మానం

తీవ్రవాదోపవాదాల తర్వాత స్పీకర్ నిర్ణయం వాయిదా: ఇండిపెండెంట్ మెంబర్‌తో కాంగ్రెసు సభ్యుల వాగ్వివాదం

న్యూఢిల్లీ, డిసెంబరు 4—లోకసభలో నేటి ఉదయం దిగుమతి లైసెన్సుల కుంభకోణం కేసు తిరిగి ప్రస్తావనకు వచ్చినప్పుడు దానిపై తర్కం కొనసాగడాన్ని నిరోధించడానికి కాంగ్రెసు సభ్యులు తీవ్రప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ రామనాథ్ గోయంకాకు కొందరు కాంగ్రెసు సభ్యులకు మధ్య వాగ్యుద్ధం చెలరేగినది.

ప్రతిపక్ష సభ్యులలో కొందరులేచి, ఈ కుంభకోణంపై నిన్న ఆసంపూర్తిగా జరిగిన తర్కాన్ని కొనసాగించడానికి ప్రయత్నించగానే, కాంగ్రెసు అగ్రశ్రేణి సభ్యులలో ఒకరైన శ్రీ ఏ. ఆర్. దాసు ముస్లిం ప్రతిపక్షం ఎత్తుగడలను ఎదుర్కొనడానికి సంసిద్ధులైనారు.

లోకసభ సభ్యుడైన శ్రీ ఆర్. ఎన్. గోయంకా, ఆయన బంధువులైన మరి కొందరు ఒక బ్యాంకును మోసగించడానికి కుట్ర చేసినట్టుగా వార్తాపత్రికలలో వచ్చిన రిపోర్టులపై పత్రికాధిపతి నుంచి శ్రీ ముస్లిం వివరణ కోరారు.

దీనితో సభలో పెద్ద గందరగోళం చెలరేగింది. స్పీకర్ జోక్యం చేసికొని పరిస్థితులను పాటించవలసిందిగా పదేపదే కాంగ్రెసు సభ్యులను హెచ్చరించడం జరిగింది. ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ రామనాథ్‌గోయంకాకు, కాంగ్రెసు సభ్యులకు మధ్య తీవ్ర వాదోపవాదాలు ప్రారంభమైనాయి

శ్రీ స్టీఫెన్ కోనావేశంతో మాట్లాడుతూ, తమ పార్టీ అభ్యంతరంపై సభాధ్యక్షులు తన రూలింగ్ ఇవ్వకపోతే తాను ప్రసంగాన్ని విరమించకుండా సభా కార్యక్రమాలను నిరోధిస్తూనే వుండగలనని హెచ్చరించినట్టు వినిపించింది.

శ్రీ బాజ్‌పాయ్ కూడా కోపోద్రిక్తుడై, కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్షం నోళ్ళను నొక్కివేయడానికి దీక్షబద్ధులై సభకు వచ్చినట్టుగా కనిపిస్తున్నదని ప్రత్యారోపణ చేశారు.

"ఇట్టి దుర్వినియోగాలు మా మీద ఎన్నో చేశారు. కాని, మేము వాటికి ఏమీ లొంగలేదు. వారు ఎంతవరకు వెళ్ళనున్నారో మేమూ చూస్తాము" అని శ్రీ బాజ్‌పాయ్ వ్యాఖ్యానించారు.

ఆ సమయంలో ఉభయ పక్షాలలో ఆగ్రహావేశాలు పెచ్చు పెరిగాయి. శ్రీ గోయంకా కోపోద్రిక్తుడై, చేతిమీద లాఠీని పైకి తీస్తూ "బయటకురండి, మీ సంగతి నేను అక్కడ చూస్తాను." అని కాంగ్రెసు సభ్యులకు సవాలు చేసినట్టు విపించింది

సభకుగాని, తనకుగాని సరియైన నోటీసు లేకుండా సభలో జరుగుతున్న చర్చలలోకి తనను లాగినందుకు శ్రీ గోయంకా ఆక్షేపణ తెలిపారు. తనపై నిందారోపణ చేయడం జరిగినది కాపున తాను దాన్ని ఖండిస్తూ ప్రకటన చేయడానికి అవకాశ మివ్వాలని శ్రీ గోయంకా కోరారు. కాని, కాంగ్రెసు సభ్యులు వదే పదే కేకలు పెట్టి అడ్డంకులు కల్పించడంలో ఆయన మాట్లాడడం సాధ్యపడలేదు.

అంతట స్పీకర్ జోక్యం చేసికొని కాంగ్రెసు సభ్యులుగాని, శ్రీ గోయంకాగాని ఈ విషయంపై ప్రస్తావించడాన్ని తాను సమ్మతించజాలనని ప్రకటించారు.

శ్రీ బాజ్‌పాయ్ ఇలా అన్నారు:

"సి. బి. ఐ. దాఖలుచేసిన ఛార్జిషీట్ నుంచి రెండు విషయాలు తేటతెల్లమైనవి. శ్రీ మిశ్రా సొంతపట్టణంలో వున్న ఒక స్కూల్‌కు కీర్తిశేషులైన మంత్రి తండ్రి పేరుపెట్టిన విషయంలో దాన్ని ఆర్థిక సమస్యలన్నీ తీరిపోగలవని శ్రీ తుల్ మోహన్ రామ్ చెప్పినట్టుగా ఆ సంస్థ మేనేజింగ్ కమిటీ రికార్డునుబట్టి స్పష్టంకావడం మొదటి విషయం.

"లైసెన్సు దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని మంత్రి ఆత్రుత చూపినట్లు, దరఖాస్తుదారులకు అన్యాయం జరిగితే, దిగుమతి కంట్రోల్ నిబంధనల కింద సహాయాన్ని పంజూరు చేయాలని ఆయన కోరినట్టు వాణిజ్య మంత్రిత్వ శాఖలో అప్పుడు శ్రీ మిశ్రాకు స్పెషల్ అసిస్టెంటుగా వున్న వ్యక్తి అందచేసిన నోట్ ద్వారా విశదంకావడం రెండవ విషయం.

"ఈ రెండు విషయాలను సమగ్ర దృష్టితో పరిశీలిస్తే, శ్రీ మిశ్రా రైల్వే మంత్రి కావడానికి ముందు ఈ కేసువల్ల ప్రత్యేక ఆసక్తి ప్రదర్శించినట్టు అర్థమౌతున్నది. అయినప్పటికి, ఈ వ్యవహారంలో తన కేమీ సంబంధం లేదని బుకాయిస్తూ, సభను పెడత్రోవ పట్టించడానికి శ్రీ మిశ్రా బుద్ధిపూర్వకంగా ప్రయత్నించారు."

శ్రీ మధులిమాయే, ఛార్జిషీట్ ఆధారంగా శ్రీ ఎల్. ఎన్. మిశ్రాపై సభా హక్కుల తీర్మానాన్ని లేవనెత్తడానికి అనుమతి కోరారు.

శ్రీ లిమాయే, ఛార్జిషీట్ నుంచి కొన్ని భాగాలు ఉదహరిస్తూ, శ్రీ మిశ్రా ఈ కేసు పట్ల మొట్ట మొదటినుంచిఆసక్తి చూపుతూ వచ్చారని, కాని, సభలో చేసిన ప్రకటన ద్వారా తనకేమీ సంబంధం లేనట్టు ఆయన తెలియజేశారని ఆక్షేపించారు.

శ్రీ మిశ్రా మంత్రివర్గంనుంచి రాజీనామాచేయాలని ఆయన కోరారు. శ్రీత్యాగి మాయి ఐను మాట్లాడుతూ, శ్రీ తుల్ మోహన్ రామ్ ఇతరులు ఒక పట్టులో శ్రీ మిశ్రాతో ఈ విషయాన్ని గురించి సంప్రతింపులు జరిపారన్నారు.

కొని వ్రాజెక్టు విషయంలో శ్రీ ఎన్. కె. సింగ్ తండ్రి శ్రీ మిశ్రాకు మేలు చేయడం జరిగిందనడం వాస్తవం కాదా అని శ్రీ ఐను ప్రశ్నించారు.

అంతట స్పీకర్ సభను భోజన విరామ సమయానికి వాయిదా వేస్తూ ఈ విషయాన్ని రేపు పరిశీలించగలమని చెప్పారు.

సి. బి. ఐ. నివేదిక అందజేయకపోతే లోకసభలో సత్యాగ్రహం: శ్రీ మురార్జీ బెదిరింపు

ఆంధ్రలోని మునిసిపల్ టీచర్లపై మొత్తం ఖర్చు మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం

వచ్చే మార్చినుంచి కొత్తపద్ధతి అమలు: ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 4 — ఆంధ్ర ప్రాంతంలో మునిసిపల్ పాఠశాలలకు అయ్యేమొత్తం ఇచ్చును భరించడానికి నేడు రాష్ట్ర మంత్రివర్గం నిశ్చయించింది.

ఇప్పటివరకు మునిసిపల్ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు, అలవెన్సులు ఇవ్వడానికి అవుతున్న మొత్తం ఖర్చులోసగం మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తున్నది.

నేడిక్కడ మంత్రివర్గ సమావేశం అనంతరం ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు తెలియజేస్తూ, ఈ కొత్త నిర్ణయం 1975 మార్చి ఒకటవ తేదీనుంచి అమలుకి రాగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

అనాథ శరణాలయాలపై అదనపు ఖర్చు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అనాథ శరణాలయాలలో నివసిస్తున్న పృథ్వులు, పిల్లలు, స్త్రీల విషయంలో తలసరి ఖర్చును పెంచడానికి కూడా మంత్రివర్గం నిర్ణయించిందని. ఈ నిర్ణయంవల్ల దాదాపు ఆరువేల మందికి ప్రయోజనాలు కల్గుతాయని. దీనివలనతంగా ప్రభుత్వానికి అదనంగా ఏడున్నర లక్షల రూపాయలు ఖర్చుకాగలదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

నగరంలో ముతక బియ్యం ధరల హెచ్చింపు

హైదరాబాద్‌లోని చౌక డిపోల్ద్వారా సప్లయి చేస్తున్న ముతక బియ్యం ధరను కిలో 1-40 రూపాయలనుంచి 1-60 రూపాయలకు హెచ్చించినట్టు శ్రీ వెంగళరావు ఒప్పుకున్నారు. రైతులకు చెల్లించే ప్రొక్యూర్‌మెంటు ధర పెరిగిన దృష్ట్యా ఈ చర్య తీసికొనవలసి వచ్చినట్టు ఆయన వివరించారు

రైతులపై లెవీ కేసుల ఉపసంహరణకు షరతు

క్రిందటి సంవత్సరం లెవీ ధాన్యాన్ని ఇవ్వని వ్యవసాయదారులు ఐకాయితో పాటు ఈ సంవత్సరపు లెవీ ధాన్యాన్ని ఇచ్చిన పక్షంలో వారిపై పెట్టిన కేసులన్నిటిని ప్రభుత్వం ఉపసంహరించుకోగలదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

రాబోవు రెండు సంవత్సరాలలోనే రాష్ట్రంలో గోధుమ వంటలో వ్యయంపమ్మిడి పొందగలదని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

అనేక విధిభాగాల సప్లయికి దేశీయ వనరులు అభివృద్ధిచేయడంలో చెప్పుకోతగిన పురోగతి సాధించినట్టు ఆయన తెలియచేశారు.

"ప్రపంచంలో కెల్లా పొడవైన వరి విత్తనాన్ని రూపొందించారట!"

"అయితే ఇకనేం, గింజలు లెక్కపెట్టి రేషనింగ్ ఇచ్చేస్తారు!"

"మంత్రుల సమాధానాలు ముందుగా నాకు చూపాలని చెప్పలేదు"

లోకసభలో ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 4—పార్లమెంటులో యిచ్చే సమాధానాలను ముందుగా తనకు చూపించాలని మంత్రులకు తన హయాంలో సర్క్యులర్ ఏదీ జారీచేయలేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధాని లోకసభకు వచ్చి సభ్యులకు ఈ హామీ యిచ్చారు.

అయితే 1964లో ఆ విధంగా సూచించడం జరిగిందని, అంతకుముందు ఒక సందర్భంలో పాకిస్తాన్, కాశ్మీర్‌కు సంబంధించిన ప్రశ్నలను ప్రధానికి చూపించాలని సూచించడం జరిగిందని శ్రీమతి గాంధి తెలియజేశారు

ఎవరైనా ఒక మంత్రి చూడమని కోరితే మినహా, మామూలుగా ప్రశ్నలను తాను చూడనని ఆమె అన్నారు.

సోషలిస్టు పక్ష సభ్యుడు శ్రీ మధుదండావతే నవంబరు 28వ తేదీన ప్రధాని సచివాలయం జారీచేసిన సర్క్యులర్ గురించి తాను ప్రస్తావించిన విషయంపై స్పీకర్ శ్రీ థిల్లాన్‌కు ప్రధాని పంపించిన లేఖ సమస్య లేవనెత్తిన సమయంలో శ్రీమతి ఇందిరాగాంధి హడావుడిగా సభలోనికి వచ్చారు.

తనకు అందినలేఖ కాపీని రికార్డులో భాగంగా ఉంచాలని శ్రీ దండావతే కోరారు.

ప్రశ్నోత్తరాల సమయంలో కార్యక్రమాలను శ్రీ దండావతే విఘాతపరచేస్తున్నందుకు పెక్కుమంది కాంగ్రెసు సభ్యులు అభ్యంతరం తెలియజేశారు. కాని, జనసంఘ్ సభ్యుడు శ్రీ అటల్ బిహారీ బాజ్‌పాయ్ మాటాడుతూ, మంత్రులు తమ సమాధానాలను తనకు చూపించాలని వచ్చిన ఆరోపణపై ప్రధాని సభవారికి వివరించాలని కోరారు.

లేఖ చదవడానికి శ్రీ థిల్లాన్ సిద్ధమైన సమయంలో ప్రధాని సభలోకి రావడం గమనించి. "ఆమె వచ్చారు" అనిచెప్పి ఆ విషయాన్ని ప్రధానికి విడిచిపెట్టారు.

తాను ప్రస్తావించిన విషయంపై స్పీకర్ శ్రీ థిల్లాన్‌కు ప్రధాని పంపించిన లేఖ సమస్య లేవనెత్తిన సమయంలో శ్రీమతి ఇందిరాగాంధి హడావుడిగా సభలోనికి వచ్చారు.

తనకు అందినలేఖ కాపీని రికార్డులో భాగంగా ఉంచాలని శ్రీ దండావతే కోరారు.

ప్రశ్నోత్తరాల సమయంలో కార్యక్రమాలను శ్రీ దండావతే విఘాతపరచేస్తున్నందుకు పెక్కుమంది కాంగ్రెసు సభ్యులు అభ్యంతరం తెలియజేశారు. కాని, జనసంఘ్ సభ్యుడు శ్రీ అటల్ బిహారీ బాజ్‌పాయ్ మాటాడుతూ, మంత్రులు తమ సమాధానాలను తనకు చూపించాలని వచ్చిన ఆరోపణపై ప్రధాని సభవారికి వివరించాలని కోరారు.

లేఖ చదవడానికి శ్రీ థిల్లాన్ సిద్ధమైన సమయంలో ప్రధాని సభలోకి రావడం గమనించి. "ఆమె వచ్చారు" అనిచెప్పి ఆ విషయాన్ని ప్రధానికి విడిచిపెట్టారు.

జనవరి 27 న అసెంబ్లీ సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 4— రాష్ట్ర శాసనసభ సమావేశం జనవరి 27వ తేదీన ప్రారంభమై 1975 మార్చి నెల ఆఖరు వరకు కొనసాగుతుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

మంత్రివర్గ సమావేశం అనంతరం వెంటనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ వెంగళరావు ఉభయ సభల సంయుక్త సమావేశంలో గవర్నరు ప్రసంగంతో సమావేశం ప్రారంభంకాగలదని చెప్పారు. అవసరమైతే సమావేశాన్ని ఏప్రిల్ మొదటివారం వరకు పొడిగించడం జరుగుతుందని అన్నారు.

1975 జనవరి ఒకటవ తేదీ నుంచి పూర్తిబడ్జెట్ పరిమితి పద్దుల అమలు చేయడాన్ని ప్రారంభించేందుకు అవసరమయ్యే అన్ని పరికల్పనలూ సంబంధమైన శాఖలు ఏర్పాటుచేయవలసిందిగా సూచించినట్టు శ్రీ వెంగళరావు వెల్లడించారు.

కేరళలో డిసెంబర్ నెల ఆఖరున జరగవలసిన పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయడానికి నిశ్చయించినట్టు తిరువేంద్రం వార్త.

ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణంపై సవివరమైన నివేదిక

నిపుణులను కోరినట్లు ఆంధ్ర ఎం. పి. ల ప్రతినిధివర్గానికి కేంద్ర మంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 4—విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంపై సవివరమైన నివేదిక తయారుచేయవలసిందిగా నిపుణులను కోరినట్లు కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ దండ్రిదత్తోపాధ్యాయ తమను కలుసుకున్న ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గానికి హామీ యిచ్చినట్టు ప్రతినిధివర్గం నాయకుడు, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడు శ్రీ వి. టి. రాజు తెలియజేశారు.

ప్రాజెక్టు కార్యాలయాన్ని విశాఖపట్నం తరలించడానికి చర్యలు తీసుకోవగలమని మంత్రి హామీ ఇచ్చినట్టు కూడా శ్రీ రాజు నేడిక్కడ ఎగ్జిక్యూటివ్ ఎంజినీర్లకు తెలియజేశారు.

ప్రాజెక్టు సివిల్ వర్క్సు ఒంటరిగా చేపట్టవలసిన అవసరాలను ప్రతినిధివర్గం మంత్రికి సమర్పించినట్టు ఆయన చెప్పారు. ఈ విషయంగా నిర్మాణ కార్యక్రమాలు, ప్రాజెక్టు కార్యాలయం తరలింపు జరపడం వల్ల, రాష్ట్ర ప్రజలలో ప్రాజెక్టు త్వరలో అమలుజరుగగలదనే విశ్వాస పూరితమైన భావాలు పరవడం కలుగజేస్తుందని వీరు శ్రీ రావుకు చెప్పారు.

గోదావరి జలాలను మళ్ళింపజేస్తుంటే అందులోని కొంతభాగాన్నయినా ప్రభుత్వం చురుగ్గా ఎత్తిపోస్తున్నదని. ఆ విషయమై త్వరలోనే ఒక నిర్ణయం తీసికొనగలమని మంత్రి వాగ్దానం చేశారని శ్రీ రాజు తెలిపారు.

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటును 1974—75 బడ్జెట్‌లో రెండు కోట్ల రూపాయలు కేటాయించారని. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏడు కోట్ల రూపాయలు కేటాయించాలని విజ్ఞప్తి చేసినదని. ఈ విజ్ఞప్తిని పరిస్కరించాలని ప్రతినిధివర్గం మంత్రికి నివేదించిన వినతిపత్రంలో కోరింది.

ఈ విధంగా ఏడు కోట్ల రూపాయలు కేటాయించినట్లయితే, ఫ్యాక్టరీ నిర్మాణం సాధ్యంకావడం, ఫలితంగా వ్యయం పెరిగిపోవడం జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

పదలివేసిన భూమిని కూడా సేకరించాలని, నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించాలని ప్రతినిధివర్గం కోరింది.

ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఎం. రామగోపాలరెడ్డి, కె. సూర్యనారాయణ, నరసింహారెడ్డి, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ వున్నారు.

రాజ్యసభలో ప్రతిపక్షాల గలభా

ఆకస్మికంగా సభ వాయిదా: లైసెన్సుల కుంభకోణంపై గందరగోళం

న్యూఢిల్లీ, డిసెంబర్ 4— నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు లైసెన్సుల కుంభకోణంపై కొద్దిసేపు, తర్కించి, ఆ తరువాత సభ వాయిదా వేయవలసిందిగా కోరారు. ఈ విషయంగా సభ కొద్దిసేపు వాయిదా పడినది. తిరిగి సమావేశమైన తరువాత ఈ అంశాన్ని చర్చించడానికి ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. కాని, ఉపాధ్యక్షులు శ్రీ కె. డి. మాలవీయ ఈ విషయం చర్చించడానికి అనుమతి నివ్వలేదు. ఆ తరువాత సభ వాయిదా పడినది.

ఒక దశలో సభ్యులు శ్రీ ఎస్. డి. నాయుడును శ్రీ రంగనాథ్ లేదు. సి. బి. ఐ. నివేదిక సమర్పించాలని నినాదాలు చేశారు. డిప్యూటీ చైర్మన్ శ్రీ జి. యువరాజ్ శ్రీ లాల్‌నారాయణ్ పేరును ఎలవడం ప్రకటించింది

దిగుమతి లైసెన్సుల సమస్యను రాజ్యసభలో మొదట గల పార్టీలోనూ సహా నిలదీశాలలో కొందరు కాంగ్రెసు సభ్యులు తమిస్తారు. ఆ తర్వాత కూడా సభలో ఈ సమస్యపై ప్రస్తావనకు వచ్చింది గాని, నేడు జరిగినంత అల్లరి గతంలో జరగలేదు.

ఒక దశలో మార్క్సిస్టు సభ్యుడు శ్రీ సరోజ్‌ఖాన్ చేసి అడుగుతూ, "నేను శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ కృష్ణకాంతలు ఎందుకు మౌనంగావున్నారని"ప్రశ్నించారు.

ఈ సమస్యలపై గొడవ జరిగినప్పుడు కాంగ్రెసు సభ్యులు ప్రశాంతంగా వున్నారు. కొందరు మాత్రం ఒకటి రెండుసార్లు కోర్కెం చేయుటని వాయిదా తీర్మానంపై చర్చ జరిగేందుకు అనుమతించాలని అన్నారు.

శ్రీ చంద్రశేఖర్ (కాం.): కొందరు ప్రతిపక్ష సభ్యులు సి. బి. ఐ. నివేదిక కావాలంటున్నారు. కాని వారికి ప్రభుత్వం ఎప్పటికి తెలుసు. తాత్కాలిక తీర్మానంపై చర్చను సి. పి. ఐ. సభ్యులు శ్రీ కృష్ణకాంతలు మాత్రమే ఉన్నారని మాట్లాడుతున్నారు తెలుస్తున్నది. కనుక అది ఏది నిబంధనలలో పొందుపరచలేదు. లైసెన్సుల సమస్యను సవరించవచ్చు.

అయితే శ్రీ చంద్రశేఖర్ చేసిన సైనికుడు సమస్యలు సమస్యగానే ప్రతిపాదించి

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ మాలవీయ అల్జీరియా పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 4—పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ విన్న రాత్రి ఇక్కడి నుంచి అల్జీరియా వెళ్ళారు ఆయన అక్కడ వారం రోజులు వుండిస్తారు. పెట్రోల్ ధరలు, పెట్రోల్ అన్వేషణలో ఇండియాకు సహకారం అంశాలపై శ్రీ మాలవీయ ఆ దేశం నాయకులతో చర్చలు జరుపుతారు.

శ్రీ మాలవీయ లిబియాలోని ఇండియా రాయబారితో రోమ్‌లో చర్చలు జరుపుతారు.

పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థలో అల్జీరియా కూడా సభ్యురాలు. ఆ సంస్థ ఈ నెల 12వ తేదీనుంచి వియన్నా సమావేశం కానున్నది.

బంగారం ధర బాగా తగ్గుదల

బొంబాయి, డిసెంబరు 4— జనవరి ఆరవ తేదీన అధికార కల్పలనుంచి 20 శతకోటి పౌండ్లు బంగారాన్ని అమ్మివేయడం జరుగుతుందన్న అమెరికా ప్రభుత్వ ప్రకటన కారణంగా ఇక్కడ బంగారం ధర బాగా పడిపోయింది.

పది గ్రాముల స్టాండర్డ్ బంగారం ధర 593 నుంచి 582 కు పడిపోయింది. కొనుగోలుదారులు ఎట్టిపరిస్థితిలోనూ బంగారాలు మార్కెట్ ఇవ్వకుండా వాయిదా వేయడం ప్రకటన కారణంగా గందరగోళంలో పడిపోయింది. లండన్‌లో కూడా పేర్కొనబడిన బంగారంధర ఔన్సుధర 180 డాలర్లు నుంచి 170.50 డాలర్లకు తగ్గిపోయింది.

తమిళనాడులో ప్రభుత్వం తమ రాష్ట్రంలో ఉత్పత్తి అయిన ముతక ధాన్యాన్ని లెవీ వసూలుచేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి కోరినట్టు మదురై వార్త.

కోయిలకుంట్ల, రాయదుర్గ, డోర్నకల్ ఉపఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థులుగా ఎం. వి. సుబ్బారెడ్డి, పి. వెంకట నారాయణ, ఆర్. సురేందర్‌రెడ్డి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 4— రాష్ట్ర శాసనసభకు కోయిలకుంట్ల, రాయదుర్గ్, డోర్నకల్ నియోజకవర్గాలనుంచి జరిగే ఉపఎన్నికలకు శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి, శ్రీ పి. వెంకటనారాయణ, శ్రీ ఆర్. సురేందర్ రెడ్డిలను అభ్యర్థులుగా కాంగ్రెసు పార్టి నిర్ణయించింది.

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వి. వెంకటనారాయణ నేడిక్కడ ఈ విషయం ప్రకటించారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, శ్రీ జె. చిన్నస్వామి, మాజీ లోక్సభ సభ్యుడు శ్రీ ఎమ్. రామచంద్రారెడ్డి ప్రభృతి కార్యకర్తలు ఈ నియోజకవర్గాలలో ఉపఎన్నికలు అవసరమయ్యాయి.

నామినేషన్లు దాఖలుకు తేదీలను 10వ తేదీ చివరి రోజు అనదగినదనుచు జనవరి అయిదవ తేదీన ఎన్నిక జరుగుతుంది.

శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ మాజీ అధ్యక్షుడు కాగా, శ్రీ పి. వెంకట నారాయణ అనంతపురం జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు.

శ్రీ సురేందర్ రెడ్డి లోకసభ మాజీ సభ్యుడు. కీర్తిశేషులు రామచంద్రారెడ్డికి దామరవారి

కృష్ణానదీ జలాల ట్రిబ్యునల్ సమావేశానికికర్నాటకహాజరు

న్యూఢిల్లీ, డిసెంబర్ 4—కృష్ణానదీ జలాల వివాదంపై చర్చలనుంచి ఈ సంవత్సరం ఆగస్టు నెలలో నిరసనగా ఉపసంహరించుకున్న కర్నాటక ప్రభుత్వం తిరిగి సమావేశంలో పాల్గొంటున్నది.

ట్రిబ్యునల్ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. ఆ సమావేశంలో ఆ వివాదానికి సంబంధించిన మూడు రాష్ట్రాల—మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్- ప్రతినిధులు హాజరయ్యారు. ట్రిబ్యునల్ పట్టే సమావేశం 1975 జనవరి 29వ తేదీన ఢిల్లీలో ఏర్పాటుకు నిర్ణయించారు.

అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాల చట్టం (1956) కింద ఈ ట్రిబ్యునల్‌ను 1969 ఏప్రిల్ నెలలో ఏర్పాటుచేశారు ఆ ట్రిబ్యునల్ తన తీర్పును గత సంవత్సరం డిసెంబరులో యిచ్చింది ఆ తీర్పుకు ప్రాతిపదిక అయిన డేటాను గురించి కొన్ని వివరణలను రాష్ట్రాలు అప్పుడు కోరాయి. ఆ వివరణలను ఎడిషనల్ ఇన్వెస్టిగేషన్ జరిగింది. ఆ వివరణలపై యిప్పుడు చర్చలు కొనసాగుతున్నాయి.

ఆ తీర్పు ప్రకారం విజయవాడవరకు కృష్ణానదిలో 2010 శతకోటి ఘనపుటడుగుల నీరు ప్రవహించగలదని అంచనా వేశారు. ఆ నీటిని మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వరుసగా 560:695:800 దామాషాను పంచిపెడతారు. మూడు రాష్ట్రాల మధ్య అంగీకారంతోగాని, పార్లమెంటు చట్టంద్వారాగాని కృష్ణానదీలోయ సంస్థను ఏర్పాటు చేస్తారు.

మహారాష్ట్రకు కేటాయించిన నీటిలో సంవత్సరానికి కోయ్నా జలవిద్యుత్ ప్రాజెక్టునుంచి 67.5 శతకోటి ఘనపుటడుగులు మించి నీరు మళ్ళింపకూడదు. వరుసగా అయిదు సంవత్సరాలలో టాటా జలవిద్యుత్ కేంద్రంనుంచి 12 శతకోటి ఘనపుటడుగులకు మించిగాని ఒక సంవత్సరంలో 54.55 శతకోటి ఘనపుటడుగులు మించిగాని నీరు మళ్ళింపకూడదు.

మూడ్ ప్రభు, తుంగభద్ర, వేదవతి ఉపనదులు సుంచి, భీమానది నీటిని ఉపయోగించే విషయంలో కూడా నిర్బంధాలు విధించారు.

ఈ సంవత్సరం ఆగస్టునెలలో, కొన్ని సమస్యల విషయంలో రాష్ట్ర వాదనలను ట్రిబ్యునల్ అంగీకరించనందున భావించడం వలన ట్రిబ్యునల్ నుంచి ఉపసంహరించుకుంటున్నట్టు కర్నాటక ప్రభుత్వం ప్రకటించింది. కాని, ట్రిబ్యునల్ చర్చలలో తిరిగి పాల్గొనమని కేంద్రం ఒప్పించింది.

ఉక్కు ఫ్యాక్టరీ కోసం విద్యార్థుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అనంతపురం, డిసెంబరు 4— కళాశాల ఎదుటలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా స్థానిక కళాశాల విద్యార్థులు. ఇంటర్ మీడియట్ విద్యార్థులు నిన్న మధ్యాహ్నం కొత్త ప్రధాని అవుతారు

జపాన్ ప్రధానిగా శ్రీ టాకియోమికి ఎన్నిక

టోక్యో, డిసెంబరు 4— అధికార లిబరల్-డెమొక్రాటిక్ పార్టీ నేడు కొత్త పార్టీ అధ్యక్షుడుగా శ్రీ టాకియోమికిని ఎన్నుకోవడంగా ఎన్నుకున్నది. ఆయన పదవీకాలం 67 సంవత్సరాలు. పార్టీ అధ్యక్షుడే జపాన్ కొత్త ప్రధాని అవుతాడు

జపాన్ పార్లమెంటు ఉభయ సభల పార్టీ సభ్యుల సంయుక్త సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

1974 డిసెంబర్ 5 గురువారం	1974 డిసెంబర్ 6 శుక్రవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక బ॥ షష్ఠి: ఉ॥ 10-00 ఆశ్లేష: ఉ॥ 8-35 వర్జ్యం: రా॥ 7-45 నుంచి 9-14 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక బ॥ సప్తమి: ఉ॥ 7-38 అశ్వని: తె॥ 5-16 మఘ: ఉ॥ 6-55 పు॥: తె॥ 5-15 వర్జ్యం: మ॥ 2-22లకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

లైసెన్సుల వ్యవహారం

దిగుమతి లైసెన్సులకు సంబంధించిన వ్యవహారం కొన్ని నెలలుగా దేశంలో తీవ్ర వాదోపవాదాలకు కారణమైంది. బీహార్ ఉద్యమం తర్వాత ఇంతగా వివాదాస్పదమైన వ్యవహారం ఇటీవలి కాలంలో మరొకటి లేదు. ఇప్పటికి కూడా ఇది ఒక కొలిక్కి రాకపోగా, మరింతగా ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.

ఈ వ్యవహారంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రతిపక్షాల ప్రయత్నం. వాటి ఎత్తుగడకు లొంగిపోరాదని ప్రభుత్వం పట్టుదల. ఈ రెండింటి మధ్య పార్లమెంటులో కడచిన మూడు వారాలుగా ఇదే ప్రధాన సమస్యగా పరిణమించింది. తక్కిన దేశ సమస్యలన్నీ అటుగున పడిపోయాయి. ఇది శోచనీయం.

ఈ సందర్భంలో జరిగిన అవక తవకలపై, ఆరోపణలపై పార్లమెంటరీ కమిటీ దర్యాప్తును ఏర్పాటుచేయాలని ప్రతిపక్షాలు కోరగా, క్రిందటి పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వం తిరస్కరించింది. ఈ వ్యవహారాన్ని సి.బి.ఐ. దర్యాప్తుచేస్తున్నదని, దాని నివేదిక అందగానే పార్లమెంటుతో సంప్రతిస్తామని అప్పటిలో ప్రభుత్వం సమాధానమిచ్చింది. దీని అర్థం సి. బి. ఐ నివేదికను పార్లమెంటుకు సమర్పిస్తామని కాదా అని ప్రతిపక్షాల ప్రశ్న. అలా సమర్పించకుండా, దాన్ని చర్చించే అవకాశాన్ని పార్లమెంటుకు ఇవ్వకుండా ప్రభుత్వం ఈ కేసును కోర్టుకు తీసుకు వెళ్లడం పార్లమెంటు కిచ్చిన హామీని ఉల్లంఘించడమే నని వాటి వాదం. ఈ వాదాన్ని ప్రభుత్వం అంగీకరించడం లేదు.

కాని, ఈ ఉదంతంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు మొదటినుంచి అనుమానాలకు కారణమయ్యే విధంగా వుండడం శోచనీయం. కొందరు సభ్యుల ప్రవర్తన మొత్తం పార్లమెంటు ప్రతిష్ఠకే భంగకరంగా పరిణమిస్తున్న సందర్భంలో ఈ విషయాన్ని పార్లమెంటరీ కమిటీచేత దర్యాప్తు చేయించడానికి అది ఎందుకు వెనుకాడింది? అర్థం కావడం లేదు. జరిగిన కుంభకోణాన్ని సి. బి. ఐ. చేత దర్యాప్తుచేయించిన మాట నిజమే. కాని, ఆ దర్యాప్తు ఫలితమైన నివేదికను పార్లమెంటుకు సమర్పించడానికి ఎందుకు నిరాకరించవలెనో కూడా అర్థం కావడం లేదు. క్రిందటి సెప్టెంబరులో అప్పటి హోం మంత్రి శ్రీ దీక్షిత్ లోకసభలో ఇచ్చిన హామీప్రకారం ఆ విధంగా సి. బి. ఐ. నివేదికను పార్లమెంటుకు సమర్పించి వుండవలసింది. కాని, ఆ విధంగా చేయలేదు. దీన్నిబట్టి ఈ వ్యవహారంలో ఏవో దాచవలసిన విషయాలు ప్రభుత్వానికి కలవని ప్రతిపక్షాలు అనుమానించడానికి, ఆరోపించడానికి అ కాశం కలగలేదా?

సి. బి. ఐ. నివేదికను పార్లమెంటుకు సమర్పించకపోతే, సత్యాగ్రహం చేయగలమని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయి మంగళవారంనాడు లోకసభలో హెచ్చరిక చేశారు. ఆయన బెదరింపును మరికొందరు ప్రతిపక్షాలవారు కూడా సమర్థించారు. ఇప్పటివరకు సత్యాగ్రహాలు పార్లమెంటు, వెలుపల మాత్రమే జరగడం పరిపాటిగా వున్నది. ఇకపై పార్లమెంటులోనికి కూడా సత్యాగ్రహాయుధాన్ని తీసుకువస్తే ఏమి జరుగగలదో ఊహించలేము. పార్లమెంటు చర్చకు వేదిక వంటిది దాన్ని ప్రత్యక్ష చర్చకు వేదికగా చేయడం జరిగితే, మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మరింతగా సగంబాట్ల పాలై పోక తప్పదు.

ఇంతేకాదు. దిగుమతి లైసెన్సుల విషయంలో జరిగినది నిజానికి గోటితో మీటితే పోయేంత చిన్న విషయం. కాగా, దానిపై ప్రతిపక్షాలు గొడ్డలి ప్రయోగించగలమని బెదరించేటంతవరకు ఈ వ్యవహారాన్ని వెళ్లనివ్వడం ప్రభుత్వం దూరాలోచన లేకుండా, అనాలోచితంగా చేసిన పనిగా కనిపిస్తుంది. పార్లమెంటు దృష్టిని, దేశం దృష్టిని అనవసరంగా ఆకర్షిస్తున్న ఈ వ్యవహారాన్ని ఎంత త్వరలో, ఎంత గౌరవప్రదంగా ముగింపుకు తీసుకువస్తే అంత మంచిది ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఇందుకు కృషి చేయగలవని ఆశించాలి.

ఇండియా – నేపాల్ ప్రధానుల సమావేశం

ఢిల్లీలో 11 వ తేదీన జరుగగలదట

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 4— త్వరలో జరుగనున్న ఇండియా, నేపాల్ ప్రధాన మంత్రుల సమావేశం ఉభయ దేశాలమధ్య గల సంబంధాలను తొలగించగలదని, ఉభయ దేశాలమధ్య సదభిప్రాయం, సత్సంబంధాలు నెలకొల్పగలదన్న ఆశాభావాన్ని నేపాల్ ఉన్నతాధికారి ఒకరు వ్యక్తం చేశారు.

నేపాల్ ప్రధాని నాగేంద్రప్రసాద్ రిజాల్ యుగోస్లావియా నుంచి ఐక్యరాజ్యసమితి ఉపన్యాసం ముగించుకుని తిరిగివెడుతూ ఈ నెల 11 వ తేదీన ఢిల్లీలో ఆగనున్నారు.

ద్వైపాక్షిక అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి సంబంధించి ఇంకా కార్యక్రమం రూపొందించలేదని ఆ అధికారి చెప్పారు.

సిక్కిం సమస్యపై నేపాల్‌లో ఇండియా వ్యతిరేక ప్రదర్శనలు జరిగిన దరిమిలా ఇండియా, నేపాల్‌ల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయా అన్న ప్రశ్నకు అధికారి సమాధానం చెప్పలేదు.

వచ్చే జనవరి తర్వాత నేపాల్‌కు పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా నిలిపివేయాలన్న ఇండియా నిర్ణయం వెనుక రాజకీయ దేయం వున్నదన్న ప త్రికా విమర్శను నేపాల్ విదేశాంగ శాఖకు చెందిన ఉన్నతాధికారి తిరస్కరించారు.

అసెంబ్లీ శీతకాల సమావేశం

ఏర్పాటు చేయకపోవడం పట్ల శ్రీ శ్రీనివాసులురెడ్డి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 4 — రాష్ట్ర శాసన సభ శీతకాల సమావేశాన్ని ఏర్పాటు చేయనందుకు అసెంబ్లీలో పోషకవర్గ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి తీవ్రంగా విమర్శించారు.

శ్రీ రెడ్డి ఒక పత్రికా ప్రకటన చేస్తూ, ఉక్కు ఫ్యాక్టరీ ఎదురుచూపుల కొరత, ధాన్యం లెవీ వంటి ప్రధాన సమస్యలు వున్నప్పటికి అసెంబ్లీ శీతకాల సమావేశాన్ని ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు.

సవరణ బిల్లులను వాయిదావేసి బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెడితే, బడ్జెట్ సమావేశం చాలా పెద్దది కాగలదని, వివరంగా చర్చించడానికి వ్యవధి చాలదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ బిల్లులు ఆమోదించబడకపోతే పంచాయతీరాజ్, సహకార సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం వుండకపోవచ్చునని. ఎన్నికలను సకాలంలో నిర్వహించకుండా ఈసంస్థలను స్పెషల్ ఆఫీసర్ల చేతులలో వుంచడం వివేకవంతం అయిన పని కాదని ఆయన పేర్కొన్నారు.

ధరల సూచిక ప్రకారం కరవుభత్యం పెంపు

ప్రభుత్వానికి తెలంగాణా ఉద్యోగుల నాయకుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 4— ధరల సూచికలో పెరుగుదల వున్నప్పుడల్లా కరవుభత్యాన్ని పెంచడం లేదా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవుభత్యం పెంచినప్పుడల్లా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెంచడం అన్న సూత్రాన్ని ఆమోదించాలని తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. స్వామినాథం ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ఎన్నికల ఖర్చు – ఇండియా, బ్రిటన్‌ల విధానాలు

బ్రిటన్‌లో కడచిన రెండు దశాబ్దాలలో కేవలం అయిదే అయిదు ఎన్నికల పిటిషన్లువచ్చాయి. అలాగే కడచిన 53 సంవత్సరాలలో ప్రభుపులసభకు 23 క్రిమినల్ అప్పీల్స్ మాత్రమే వచ్చాయి. మరి, ఇ డియాలోని ఎన్నికల పిటిషన్ల సంఖ్యను వీటితో పోల్చితే?

మన దేశంలో ఎన్నికల పిటిషన్ల సంఖ్య చాలా పెద్దదిగా వుంటుంది. మొదటి జనరల్ ఎన్నికలలో లోకసభ, రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలలో మొత్తం 338 ఎన్నికల పిటిషను వచ్చాయి. రెండవ జనరల్ ఎన్నికల తరువాత 472, మూడవ జనరల్ ఎన్నికల తరువాత 356, 1971 లో లోకసభ ఎన్నికల తరువాత 58 ఎన్నికల పిటిషన్లు వచ్చాయి.

1952 నుంచి ఈ ఎన్నికల పిటిషన్ల విచారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 220 కమిషన్‌లను నియమించాయి.

అలా ఎందుకు జరిగింది? ఇండియాలో వున్న లోపమేమిటి? ఇన్ని ఎన్నికల పిటిషన్లు ఎందుకు వచ్చాయి? ఎన్నికల సంస్కరణలపై నియమించబడిన పార్లమెంటరీ కమిటీ ఈసమస్యలన్నింటిని పరిశీలిస్తుంది.

ఇంగ్లండ్‌లో పార్లమెంటు ఎన్నికలలో ఒక అభ్యర్థి ఖర్చు పెట్టదగిన మొత్తం 750 పౌన్లు మాత్రమే. అమెరికాలో ఇది ఎదివేల డాలర్ల నుంచి 25 వేల డాలర్లవరకు వుంది.

లోకసభ ఎన్నికలకు భారతదేశంలో ఒక అభ్యర్థి 35 వేల రూపాయల వరకు ఖర్చుపెట్టవచ్చు. ఇంగ్లండ్‌లో చాలామంది అభ్యర్థులు 750 పౌన్ల కంటె తక్కువే ఖర్చు పెడతారు. అక్కడ ఎన్నికల ఖర్చు విషయంలో అభ్యర్థులు చాలా జాగ్రత్తగా వుంటారు. పొదుపుగా డబ్బు ఖర్చుపెడతారు.

అల్బర్ట్ ఇవాన్స్ అనే లేబర్ పార్టీ అభ్యర్థి ఒక నియోజకవర్గంలో 1964 లోను, 1966 లోను మూడు వందల పౌన్ల కంటె తక్కువ ఖర్చుపెట్టి ఆ సీటును నిలుపుకున్నాడు. 1970 లో జాన్ పార్కర్ అనే అభ్యర్థి చాలా పెద్దదైన డాజెన్‌హామ్ నియోజకవర్గంలో కేవలం 299 పౌన్లు ఖర్చుపెటి నెగ్గాడు. ఎస్. ఎ. డేవిస్ అనే అభ్యర్థి ఇంతకంటె తక్కువ ఖర్చుపెట్టి గెలిచాడు.

ఇండియాలో కేవలం 35 వేల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టి లోకసభకు ఎన్నికైనామని ఎందరు చెప్పుకోగలరు? ఈ మౌలికమైన ప్రశ్నకు పార్లమెంటు జవాబు కనుగొనాలి.

అమెరికాలో....

అమెరికాలో రాజకీయ ప్రచారాలు చాలా ఖర్చుతో కూడుకున్నవి. 1968లో డెమొక్రాటిక్, రిపబ్లికన్ పార్టీల జాతీయ సమావేశాలు మొత్తం 14.2 మిలియన్ల డాలర్లు అయినాయి. 1960 లో 25 మిలియన్ల డాలర్లు, 1964 లో 35 మిలియన్ల డాలర్లు.

భారతదేశంలో 1971 నాటి లోకసభ ఎన్నికలలో ఆయా అభ్యర్థులు ఖర్చుపెట్టిన మొత్తం కేంద్ర మంత్రిణి డాక్టర్ మహీప్ చెక్కు ప్రకారం రెండు కోట్ల 60 లక్షల రూపాయలు.

కడచిన పార్లమెంటు మధ్యంతరం ఎన్నికలలో ఏ యే పార్టీ ఎంతెంత ఖర్చుపెట్టిందన్నది సమస్య. ఈ సందర్భంలో రకరకాల అంచనాలు కానవస్తున్నాయి.

1971 నాటి లోకసభ ఎన్నికలలో అన్ని పార్టీలుకలసి 25 కోట్లరూపాయలు ఖర్చుపెట్టాయని ఒక అంచనా. అంటే ఒక్కొక్క అభ్యర్థికి 4.25 రూపాయలు. 1967 లో ఒక్కొక్క అభ్యర్థికి రెండు లక్షల రూపాయలు స్వతంత్ర వారి, కాని 50 లక్షల రూపాయలు ఖర్చుచేశానని అంచనా వేసింది.

ఈ విషయంలో జనసంఘం ఏమీ పెద్ద దిండలేదు. అధికారం కోసం పెనగులాడే మధ్యంతరం ఎన్నికలకు మరింత హెచ్చుగా ఖర్చుఅవుతుంది.

బ్రిటన్‌లో

బ్రిటన్‌లో పార్టీనుంచి కాని, స్వయంగా కాని ఒక అభ్యర్థి ఖర్చుపెట్టవలసిన మొత్తానికి పరిమితి వుంది.

పార్టీ తరఫున కాని, తన తరఫున కాని ఖాతా నిర్ణీత పరిమితికి మించి ఖర్చుపెట్టలేని అందు ప్రభుత్వానికి వ్రాసి ఇవ్వాలి అలా ఖర్చుపెట్టినట్టు నిరూపితమైతే, అతనికి తీవ్రమైన శిక్ష విధిస్తారు.

ఎన్నికలకు ఖర్చుపెట్టే విషయంలో ఆయా అభ్యర్థులు తమ ఎత్తుంట్లకు చాలా జాగ్రత్తగా ఆలోచించి కాని ఆదేశాలివ్వరు.

ఒక అభ్యర్థికి తెలిసి, నిర్ణీత పరిమితికి మించి ఖర్చుపెట్టబడినా, అతడు ఎన్నికల ఖర్చును గురించి అసత్యమైన లెక్కలను యిచ్చినా, అతడు శిక్షార్హుడు అంతేకాదు. అతడు పార్లమెంటులో తన సీటును కూడా కోల్పోతాడు. అభ్యర్థి స్వయంగా ఆదేశమిస్తే కాని. ఆయన తరఫున ఎవ్వరు పత్రికలకు ప్రకటన నివ్వడం కాని, కర పత్రాలు వేయడంకాని, సభలు జరపడంకాని చేయరాదు. అంతవి ఖర్చు నిర్ణీత పరిమితిలో చేరినప్పుడు అతడు ఇక ఎన్నికల ప్రచారం కింద ఖర్చుపెట్టడానికి ఎవ్వరికి ఆదేశాలివ్వడు.

దీని ఉద్దేశ్యం ఒక పార్టీ తరఫునకాని, దాని అభ్యర్థి తరఫునకాని ఎన్నికల వ్యయం నిర్ణీత పరిమితిని మించ రాదన్నదే. తన ఏజెంట్లు, తన పార్టీ పెట్టే ఖర్చు కూడా బ్రిటన్‌లో అభ్యర్థి చేయవలసిన మొత్తం ఖర్చుకిందకే వస్తుంది

కాగా, మన దేశంలో బ్రిటన్‌లోవలె ఎన్నికల సంస్కరణలు చేయకూడదా?

శ్రీ రామ్ పంజ్వాని

(సుప్రీంకోర్టు అడ్వకేట్)

సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో మార్పులు

ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు డిసెంబరు 4— సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో మార్పులుచేయాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధివర్గం నిన్న ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డిని కలుసుకుని వినతి పత్రం సమర్పించింది.

సహకార సంస్థల సభ్యులు సుమారు నాలుగు లక్షల మంది ఈ వినతి పత్రంలో సంతకాలు చేశారు.

కోఆపరేటివ్ ఎపెక్స్‌బ్యాంకు, సెంట్రల్ ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకును విలీనంచేసి స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు ఏర్పాటుచేయాలని వారు కోరారు.

ప్రతినిధివర్గంలో సహకార కేంద్ర బ్యాంకుల ఉద్యోగులు, భూమి తనఖా బ్యాంకుల ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు వున్నారు.

ఐదవ తేదీన నేరేడ్చర్లకు ముఖ్యమంత్రి రాక

హైదరాబాదు, డిసెంబరు 4— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఐదవ తేదీన నల్గొండ జిల్లాలోని నేరేడ్చర్ల వెడతారు. ఉదయం 11 గంటలకు అక్కడ శ్రీరామా స్ట్రా బోర్డ్స్ ప్రయివేట్ లిమిటెడ్ కార్యాలయం భవనాలకు శంకుస్థాపనచేసి, మధ్యాహ్నం తిరిగి రాజధానికి వస్తారు.

వచ్చే ఏడు 160 కోట్ల మేరకు ఇండో - చెక్ వాణిజ్యం

చెకొస్లొవాకియా ప్రధాని డాక్టర్ స్ట్రాగల్ సతీసమేతంగా న్యూఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాని ఇందిరా గాంధి వారికి విమానాశ్రయంలో స్వాగతమిచ్చినప్పటి ఫొటో

న్యూఢిల్లీ, డిసెంబరు —4 ఇండియా, చెకొస్లొవాకియాల మధ్య నేడు మూడు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. వాణిజ్యం, చెల్లింపులకు సంబంధించిన ఒప్పందం ఈ మూడింటిలో ఒకటి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, చెక్ ప్రధాని డాక్టరు లుబొమిర్ స్ట్రోగల్ సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి.

వాణిజ్యం, చెల్లింపుల ఒప్పందంమేరకు ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య వృద్ధి సమతూకంలో అమలుజరుపుతారు. వాణిజ్య, వాణిజ్యేతర వ్యవహారాల చెల్లింపులు రూపాయికాక, ఇతర కరెన్సీలో జరుపుతారు.

వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ, చెక్ విదేశీ వాణిజ్యమంత్రి ఆంద్రెజ్ బార్కాక్ సంతకాలు చేసిన ఈఒప్పందం ప్రకారంప్రస్తుతం అమలులో వున్నఒప్పందం మరి అయిదేళ్ళు కొనసాగుతుంది ప్రస్తుత ఒప్పందం ఈ నెల 31 వ తేదీతో పూర్తికానున్నది

1979 డిసెంబరు 31 వరకు అమలులో వుండే ఈ కొత్త ఒప్పందం రెండు దేశాలు వార్షిక వాణిజ్య ప్రణాళికలు రూపొందించుకొనానికి సాయపడుతుంది.

1975 లో ఇండియా – చెకొస్లోవాకియా దేశాలమధ్య 160 కోటి రూపాయల వ్యాపారం నిర్వహించడానికి సంబంధించిన వాణిజ్య ప్రణాళికను రూపొందించారు.

ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక సహకారాలకు సంబంధించి ఏర్పాటుచేసిన ఇండో-జెక్ సంయుక్త సంఘం అయిదవ సమావేశానికి సంబంధించిన ఒప్పందంపైకూడా శ్రీ ఛటోపాధ్యాయ, బార్కాక్‌లుసంతకాలు చేశారు. ఈ ఒప్పందాన్ని ఉభయ దేశాలు 1974 నవంబరు 28న రూపొందించాయి. వాణిజ్య మార్పిడి, సైన్సు, సాంకేతిక రంగాలు, ఎలక్ట్రానిక్స్, పారిశ్రామిక సహకారంవంటి అంశాలకు సంబంధించి భవిష్యత్‌లో సహాయ సహకారాల గురించి ఈ ఒప్పందంలో పొందుపరచారు

నిత్యావసర వస్తువుల సరఫరా దీర్ఘకాలిక ప్రాతిపదికపై జరిపే చేసుకోవడానికి ఉభయ దేశాలు అంగీకరించాయి. సాంప్రదాయేతర వస్తువులు, ఇండియాలో తయారయ్యే వస్తువుల ఎగుమతులు అభివృద్ధి చేయడానికికూడా ఉభయులు అంగీకరించారు.

సైన్సు, సాంకేతిక రంగాలలోని అవిడాలు, రిథ్మిక్ సైన్స్, వ్యవసాయం, పరిశ్రమలు, కెమికల్స్, వైద్య రంగాల వంటి 11 అంశాలను రెండు దేశాలు గుర్తించాయి.

రెండు దేశాల ప్రణాళికా సంఘాల మధ్య ఒప్పందానికి సంబంధించి ప్రణాళికా శాఖ నోట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా. చెక్ ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్ మధ్య సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం ప్రణాళికా, అనుభవం మార్పిడి తదితర విషయాల అధ్యయనానికి ఇండో-చెక్ నిపుణుల అధ్యయన బృందాలు నెలకొల్పుతారు

కౌన్సిలర్ ఒప్పందంపై విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ వి. సి. త్రివేది, చెక్ రాయబారి డెనెక్‌లికి మధ్య సంతకాలు జరిగాయి

చెక్ ప్రధానికి ఘనమైన వీడ్కోలు

రాజధానిలో మూడు రోజుల పర్యటన అనంతరం హైదరాబాద్ బయలుదేరిన చెక్ ప్రధాని లుబొమిర్ స్ట్రాగల్‌కు ఢిల్లీ విమానాశ్రయంలో ఘనమైన వీడ్కోలు లభించింది.

ప్రధాని శ్రీమతి గాంధి ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధార్, టూరిజం మంత్రి శ్రీ రాజబహదూర్, డిప్యూటీ విదేశాంగ మంత్రి శ్రీ బిపిన్‌పాల్‌దాస్ ఇతర ఉన్నతాధికారులు, దౌత్య ప్రతినిధులు వీడ్కోలు చెప్పారు

రాష్ట్రంలో అయిదు లక్షల పెచిలుకు నిరుద్యోగులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 4—రాష్ట్రంలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో నమోదు బడి నెలలో ఉద్యోగాలను కోరుతూ నమోదు చేసుకున్నవారి సంఖ్య 20 915 కాగా, 1744 మందికి ఉద్యోగాలు చూపడం జరిగింది. ఈ నెలలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిల ద్వారా ఉద్యోగాలు పొందిన వారిలో 203 మంది స్త్రీలు. 283 మంది షెడ్యూల్ కులాలవారు 46 మంది షెడ్యూల్ తెగలవారు వున్నారు.

ఆ నెల ఆఖరునాటికి రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిల రిజిష్టరు ప్రకారం 5.64 814 వుంది.

వి. డాకుల చట్టం

విదాకుల చట్టాన్ని సరళం చేయాలని లా కమిషన్ చేసిన సిఫారసును అమలు పర్చడానికి ప్రభుత్వం ఎదురీదుతున్నట్టు న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి సరోజినీ మహిషి నిన్న లోకసభలో ప్రకటించారు

పార్లమెంటు విశేషాలు

ఉన్నతవిద్యా పరిశీలన సంఘం సిఫారసులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5— కళాశాలవిద్య గుణాత్మకంగా మెరుగుపరచడానికి స్వయం నిర్ణయాధికారాలుగల కళాశాలలను ఏర్పాటుచేయడం, విద్యాపండితులలోను, పోర్టులలోను విద్యార్థులు పాల్గొనడం ఉన్నత విద్యా సంస్కరణల పరిశీలన సంఘంచేసిన ప్రధానసిఫారసులలో కొన్ని.

విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు రాజ్యసభలో శ్రీ యోగేంద్ర శర్మ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు తెలియజేశారు.

ఈ సిఫారసులను విశ్వ విద్యాలయ గ్రాంటు కమిషన్ పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. ఈ పరిశీలన సంఘాన్ని అకమిషన్ ఏర్పాటుచేసింది.

ఈ సిఫారసులను అమలుజరపడానికి నిధులు అవసరమని, ప్రస్తుతం నిధుల సమకూర్చడం సాధ్యంకాదని తాను భయపడుతున్నట్టు శ్రీ ఎన్. జి. గోరె, ఇతరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా విద్యాశాఖ మంత్రి తెలియచేశారు. నిధుల ప్రసాదనలు రూపొందించడానికి లభ్యమయ్యే నిధుల గురించి ప్రభుత్వం స్థరమైన సూచన ఇవ్వలేకపోయినందున కమిషన్ నిర్దిష్ట పథకాలు రూపొందించ లేకపోవడానికుగల కారణాలలో ఒకటని ఆయన చెప్పారు.

కళ్యాణి విశ్వవిద్యాలయానికి నిధుల కొరత

విశ్వవిద్యాలయం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, నిబ్బందికి నవంబరు నెల వేతనాలు ఇవ్వగల స్థితిలో కూడా లేదని కళ్యాణి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ విశ్వవిద్యాలయం ఛాన్సలరుకు తెలియజేసినట్టు నేడు రాజ్యసభలో ప్రభుత్వం తెలియజేసింది.

నిర్వహణ గ్రాంటులను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి ఇచ్చింది. మంత్రి శ్రీ నూరుల్ హసన్ శ్రీ మనోరంజన్ రాయ్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

స్టేట్స్‌మన్ పత్రిక న్యూస్‌ప్రింట్ వాడకం

స్టేట్స్‌మన్ పత్రిక న్యూస్‌ప్రింట్ వాడకం విషయంపై వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు లోకసభలో శ్రీ వి. అర్. దాస్‌మున్షీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

పత్రికను "రద్దీ" కింద అమ్ముతున్నారన్నది వచ్చిన ఫిర్యాదులలో ఒకటని డిప్యూటీమంత్రి శ్రీ ధర్మవీర్ సిన్హా తెలియజేశారు

వార్తాపత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంట్లు

వార్తాపత్రికలలో 40 శాతం మాత్రమే అడ్వర్‌టైజ్‌మెంట్లకు ఉపయోగించి, మిగిలిన స్థలాన్ని వార్తలకు ఉపయోగించేట్టు ప్రభుత్వం హామీ యివ్వలేదని సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు లోకసభలో చెప్పారు.

కార్లు దిగుమతి తగ్గింపువల్ల 5.69 కోట్లు ఆదాయం

కార్లు స్కూటర్లు దిగుమతికి విదేశీ మారకద్రవ్యం సమకూర్చడం తగ్గించడం వల్ల ఈ సంవత్సరం ఏడవ నెలలో 5 69 కోట్ల రూపాయల విదేశీ ద్రవ్యం ప్రభుత్వం ఆదాచేసిందని నేడు లోకసభలో ప్రభుత్వం తెలియజేసింది.

తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయం

తంజావూరులోని సరస్వతి మహల్ గ్రంథాలయానికి సహాయం చేయడానికి వీలుకలిగించే పథకం వివరాలను ప్రభుత్వం తయారుచేస్తున్నదని నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ డి. పి. యాదవ్ తెలియచేశారు. 1974-75 బడ్జెట్టులో మూడు లక్షల రూపాయలు కేటాయించినట్లు కూడా ఆయన తెలియచేశారు.

షోడాయాష్ పంపిణీ

పరిశ్రమలకు అత్యవసరమైన షోడా యాష్‌తో జరుగుతున్న బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టడానికి ఎంపిలిపిధానాన్ని ప్రభుత్వం మెరుగుపర్చగలదని పెట్రోలియం, రసాయన పదార్థాలశాఖ మంత్రి శ్రీ కె. అర్. గణేశ్ నిన్న లోకసభలో ప్రకటించారు.



పిస్తరించే మంత్రివర్గంలో మీరు వుంటారని వార్త వచ్చింటో లేదో. అప్పుడే పళ్ళ బుట్టలు తీసుకొని వచ్చేస్తున్నారు. చూశారా?

కొత్త ఇంగ్లీషు పుస్తకాలు

స్వాతంత్ర్యానంతరం భారతీయ సాహిత్యం

స్వాతంత్ర్య సంసిద్ధితో భారతీయ సాహిత్యంలో కొత్త ఆశ, కొత్త ఉత్సాహం నలయెత్తి వుండవలసింది. కాని, ఆశకు బదులు నిరాశ, ఉత్సాహానికి బదులు నిరుత్సాహం తలయెత్తాయి. ఎందువల్ల?

1973 మార్చిలో సాహిత్య అకాడెమీవాడు లాంచాయిలో "స్వాతంత్ర్యానంతరం భారతీయ సాహిత్యం" అన్న విషయంపై నిర్వహించిన గోష్ఠిలో చదివబడిన ఏ వ్యాసంలో నూ ఈ ప్రశ్నకు స్పష్టమైన జవాబు దొరకదు. గుజరాతీ సాహిత్యం మీద వ్యాసం చదివిన సురేష్ జోషి, మరి ఒకరిద్దరు రచయితలు ఈవిషయాన్ని గురించి ప్రస్తావించినా, కేవలం యాదాలాపంగానే. అయినా, "ఇండియన్ లిటరేచర్ సిన్స్ ఇండిపెండెన్స్" (సాహిత్య అకాడెమీ, న్యూఢిల్లీ-1. వెల 15 రూపాయలు ఎడిటర్ ప్రొఫెసర్ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్) సమకాలిక భారతీయ సాహిత్యాన్ని గురించి సమగ్రమైన గ్రంథం. దీనిలో చాలా సమాచారం వుంది. ఇది ఎంతో ప్రయోజనకరమైనది. ఇప్పుడు ద్వితీయ ముద్రణలో వెలువడిన అకాడెమీ వారి "కాంటెంపరరీ ఇండియన్ లిటరేచర్" అన్న గ్రంథానికి ఇది పూరకమైన గ్రంథం

అరవిందుని సాహితీ విభవం

ఇప్పుడు ఇండియాలో "పి హెచ్.డి." ఇండస్ట్రీలెవ్ వ్యాపించిపోతున్నదని ప్రొఫెసర్ శ్రీ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ అంటున్నారు. ఈ "పరిశ్రమ" పరిశోధన సాహిత్యాన్ని, విమర్శా సాహిత్యాన్ని గుట్టలు గుట్టలుగా దేశంపైకి వెదజల్లుతున్నదనికూడా ఆయనఅభిప్రాయం.

డాక్టర్ ఎస్. కె. ప్రసాద్ వ్రాసిన "లిటరరీ క్రిటిసిజం ఆఫ్ శ్రీ అరవిందో" (భారతీ భవన్, జి. ఎమ్. రోడ్డు, పాట్నా-800004. వెల 65రూపాయలు) కూడా పి.హెచ్.డి. డిగ్రీకై వ

సి. బి. ఐ. నివేదికపై ప్రతిపక్షాల వైఖరి: ప్రతిఘటనకే ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3— కమ్యూనిస్టు పార్టీతో సహా మొత్తం ప్రతిపక్షం ఎంతగా కోరినప్పటికీ, దిగువతి లైసెన్సుల కుంభకోణంపై సి.బి.ఐ. నివేదికను పార్లమెంటుకు సమర్పించడానికి గాని, ఈ వ్యవహారంపై దర్యాప్తుకు పార్లమెంటరీ కమిటీని నియమించడానికి గాని ప్రభుత్వం అంగీకరించే అవకాశంలేదు.

శ్రీ మొరార్జీదేశాయ్, మరి కొందరు ప్రతిపక్ష నాయకులు సత్యాగ్రహం జరపగలమని బెదరించినప్పటికీ, ఈ కోరికలను అంగీకరించడం చెడు సంప్రదాయాలను సృష్టించడం కాగలదని, అందువల్ల ఈ ప్రయత్నాలను ప్రతిఘటించడం తప్పదని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్టు విశ్వసనీయవర్గాల వారు చెప్పారు.

ఇలావుండగా, మంత్రివర్గంలోని రాజకీయ వ్యవహారాల ఉపసంఘం నేడు సమావేశమై లైసెన్సుల సమస్యపై ఉభయ సభలలోను ప్రతిపక్షాలు అవలంబిస్తున్న ఎత్తుగడలను సమీక్షించింది. ప్రతిపక్షాలు ఒకవేళ రాజ్యాంగేతర పద్ధతులకు కూడా పాల్పడితే ఎదుర్కొనవలసిన ఎత్తుగడను సమావేశంలో పరిశీలించినట్టు తెలిసింది.

సమావేశానికి ప్రధాన మంత్రి అధ్యక్షత వహించారు. శ్రీ జగ్‌జీవన్ రామ్, శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి, శ్రీ హెచ్.ఆర్. గోఖలే, శ్రీ కె. కమురామయ్య హాజరయ్యారు.

ఇదే సమస్యను కేంద్ర మంత్రివర్గం కూడా ఈ ఉదయం సమావేశమై చర్చించింది.

అంతకుముందు లోకసభలో పంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ సి.బి.ఐ. నివేదికను సభకు సమర్పించనట్టయితే, ప్రతిపక్షాలు లోకసభలో సత్యాగ్రహం చేయడంతప్ప గత్యంతరంలేదని ప్రకటించివున్నారు.

పార్లమెంటులో లైసెన్సుల వ్యవహారం, ఇంకా ఇతర వ్యవహారాలను సమయం అతి కంగా గడిచిపోవడం, ప్రభుత్వ కార్యకలాపాలు వెనుకబడిపోవడంవల్ల మంత్రివర్గం ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే పార్లమెంటు సమావేశమైన 87 గంటలలోను 19 గంటలు మాత్రం ప్రభుత్వ వ్యవహారాలకు వినియోగించడం జరిగింది.

రాజకీయవ్యవహారాల ఉపసంఘం సమావేశానికి ముందు లోకసభ కార్యక్రమాల నిర్ణయ సంఘం సమావేశం గంటపాటు జరిగింది. దిగువతి లైసెన్సుల కుంభకోణంపైన సి.బి.ఐ. నివేదికను సభముందు పెడతారా లేదా అని శ్రీ మోహన్‌రామ్ ప్రశ్నించి, దర్యాప్తు ఏర్పాటుచేసే పార్లమెంటరీ కమిటీకి సమర్పించాలని ప్రతిపక్షాలు ఈ సమావేశంలో కోరాయి.

ఈ సమావేశానికి హాజరయ్యే ముందు ప్రతిపక్ష నాయకులు పరిస్థితిని సమీక్షించారు. వీళ్లకు తీర్పు ఆనందకరం కూడా తమ న్యాయమైన కోర్కెను ఆమోదించని ఎక్కడో తీసివేయడమే చర్యమని వారు భావించారు. నివేదికను సమర్పించడానికి ప్రభుత్వం నిరాకరిస్తే, ప్రభుత్వ కార్యక్రమాలు సభలో జరగకుండా నిరోధించగలమన్న తమ నిర్ణయాన్ని ప్రధాన మంత్రికి వారు తెలియజేశారు.

లోకసభకు గాని, పార్లమెంటరీ కమిటీకి గాని నివేదిక సమర్పించాలన్న తమ కోర్కెలలో ఏదో ఒక దానికి అంగీకరించినట్టయితే, శ్రీ తుల్‌మోహన్ రామ్‌ను లోకసభనుంచి తొలగించాలన్న తీర్మానంపై కాము పట్టుపట్టబోమని వారు సభా కార్యక్రమాల సలహా సంఘం సమావేశంలో ప్రభుత్వానికి తెలియజేశారు.

ప్రతిపక్షాల ఈ సూచనను ప్రభుత్వానికి తెలియజేయగలమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య వారికి తెలియజేశారు. బహుశా ఈ ప్రతిపాదనను శ్రీ రఘురామయ్య రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో వివరించి వుండవచ్చు.

సభా కార్యక్రమాల సలహాసంఘం సమావేశానికి హాజరయేముందు జరిగిన సమావేశంలో ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు ఎస్.ఎన్. మిశ్రా, ఎ.డి. డాంగ్‌వాయ్, మధుదండావతె, సమర్ గుహ, మధులిమాయె, భౌర్యర్యయిలను తాము సమష్టిగా లైసెన్సులకు సంబంధించిన చర్చ గురించి చర్చించారు.

శ్రీ తుల్ మోహన్‌రామ్ వ్యవహారంపై దర్యాప్తుకు పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయడం, సి. బి. ఐ. నివేదికలోసహా ఈ కుంభకోణానికి సంబంధించిన సమాచారమంతా, ఆ కమిటీ అధీనంలో వుండడం కనీసపు షరతుగా వుండాలని వారు నిశ్చయించుకున్నారు.

అయితే, గత సమావేశంలో ప్రభుత్వం నిర్వంద్వంగా నిరాకరించిన పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు ప్రతిపాదనకు ప్రతిపక్షాలు తిరిగి ప్రాణ ప్రతిష్ఠ చేయవానికి ప్రభుత్వస్తున్నదని ప్రభుత్వ వర్గాల వారు పేర్కొంటున్నారు.

లైసెన్సుల ఉదంతం: లోకసభలో చర్చ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3— దిగువతి లైసెన్సుల కుంభకోణంపై నేడు లోకసభలో జరిగిన చర్చలో శ్రీ మధు దండావతె మాట్లాడుతూ, పరిపాలకులు అక్రమంగా వ్యవహరిస్తే స్వతంత్ర భారతంలో కూడా పార్లమెంటరీ పద్ధతులతోపాటు సత్యాగ్రహాన్ని కూడా ఆశ్రయించి వచ్చునని మహాత్మా గాంధీ సూచించినట్టు ఎలిపారు.

తాము సత్యంకోసం పోరాడుతున్నామని ఆయన అన్నారు.

మైనారిటీవర్గంచేసే ఒత్తిడులకు తాము లొంగబోమని ఉద్ఘాటించిన కాంగ్రెసు సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ, వారి వాదాన్ని వారికే వదిలికొట్టగలమని, తాము మెజారిటీవర్గంచేసే ఒత్తిడులకు లొంగగలమని భావించరాదని శ్రీ మిశ్రా అన్నారు.

తాము కూడా ఓటర్లలో 56 శాతం మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నామని ఈ మాదిరిగా తమను అణచివేయజాలరని శ్రీ మిశ్రా ఉద్ఘాటించారు.

శ్రీ మధులిమాయే

మురార్జీ వాదనను శ్రీ మధులిమాయే సమర్థించుతూ, స్పీకర్ ఇచ్చిన రూలింగ్ సభల ప్రస్తావనకు తెచ్చిన కొన్ని అంశాలను స్పృశించలేదని అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. సాథే మాట్లాడుతూ, ప్రతిపక్షాల తరఫున "మీరు (స్పీకర్) ఇచ్చిన రూలింగ్‌పై విమర్శలు చేసే వకాల్తా మీరే పుచ్చుకొన్నారు" అని అన్నారు.

బాబ్ పాయ్

జనసంఘం సభ్యుడు శ్రీ బాబ్‌పాయ్ మాట్లాడుతూ తులీ మోహన్‌రామ్ నడవడికపై చర్చించడానికి సి.బి.ఐ. నివేదిక అవసరమని అన్నారు.

"సభలోని ఒక సభ్యుని నడవడికపై ప్రశ్న వచ్చినపుడు సభ చర్చించాలన్న సంప్రదాయం లేదా" అని ఆయన కాంగ్రెసు సభ్యులను ప్రశ్నించారు.

ఈ కుంభకోణంతో సంబంధంవున్న కొందరు మంత్రులు, సి.బి.ఐ. అధికారిని కాపాడడానికి శ్రీ తుల్ మోహన్‌రామ్‌ను "బలిపశువు"గా చేస్తున్నారన్న తన ఆరోపణను శ్రీ బాబ్‌పాయ్ పునరుద్ఘాటించారు.

మెజారిటీ పక్షం బలం వుండగా యథార్థాన్ని ఓటింగ్‌తో నిర్ణయించరాదని ఆయన అన్నారు.

మురార్జీదేశాయ్ ప్రతిపక్ష నాయకుడుగా ప్రతిపక్షాల అభిప్రాయాలను తెలియజేశారని శ్రీ బాబ్‌పాయ్ అన్నారు.

శ్రీ తుల్ మోహన్‌రాంనేగాక, లైసెన్సుల కుంభకోణంతో సంబంధంవున్న ఇంకా సభ్యులను కూడా తొలగించాలని శ్రీ జ్యోతిర్మయి బసు తమ తీర్మానంలో కోరారు.

సి. బి. ఐ. దర్యాప్తు ప్రాథమికదశలో లైసెన్సుల కుంభకోణం గురించి దర్యాప్తు చేయడానికి స్పీకర్ నాయకత్వాన పార్లమెంటరీ కమిటీ నెలకొల్పాలని కోరుతూ శ్రీ బసు ప్రవేశపెట్టిన మరొక తీర్మానం ఇప్పటికే స్పీకర్ వద్ద వుంది.

లైసెన్సు కుంభకోణానికి సంబంధించి 13 తీర్మానాలను స్పీకర్ స్వీకరించినట్టు లోకసభ బులెటిన్‌లో తెలిపారు.

వాటిని ప్రవేశపెట్టిన వారందరూ సోషలిస్టు, జనసంఘం సంస్థా కాంగ్రెస్, మార్క్సిస్టు పార్టీ, బి కె. డి, సి పి. ఐ. డి. ఎం. కె. లు ప్రతిపాదించాయి

పయనీర్-11 రోదసీనౌక

శనిగ్రహం వైపుగా పయనం

వాషింగ్టన్, న్యూఢిల్లీ, డిసెంబరు 3— అమెరికా ప్రయోగించిన పయనీర్-11 రోదసీ నౌక నేడు శనిగ్రహం వైపుగా పయనిస్తున్నది.

ఈ రోదసినౌక బృహస్పతి గగన తలానికి అతి సమీపంగా వెళ్ళి, అక్కడవుండే అతిప్రమాదకరమైన రేడియేషన్ శక్తి మండలాలకి తట్టుకొని, శనిగ్రహంవైపుగా పయనం కొనసాగిస్తున్నది. ఈ పయనం అయిదేళ్ళపాటు సాగవచ్చు.

ఇంత వేగంగా పయనించే పరికరాన్ని మానవుడు ముందెన్నడు నిర్మించలేదు. బృహస్పతి సంజీవిని గగన తలానికి 41,000 కిలో మీటర్ల దూరం వరకు ఈ రోదసీ నౌక వెళ్ళింది. అప్పుడు అక్కడవుండే భారీక మండలంలో గంటకు 2,37,660 కిలోమీటర్ల వేగంతో సురక్షితంగా పయనించింది.

బృహస్పతి దక్షిణ ధ్రువం ఫొటోలను ఈ రోదసినౌక పంపింది. శక్తివంతమైన రేడియేషన్ మండలం గుండా వెడుతున్నప్పుడు దానికి భూమితో సంబంధాలు తెగిపోయాయి.

విజయవాడ వద్ద వ్యాగన్‌ల మరమ్మతు కర్మాగారం

లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 3— దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ వద్ద వ్యాగన్ మరమ్మతు కర్మాగారం ఏర్పాటు పథకాన్ని మంజూరు చేసినట్టు రైల్వే శాఖ ఉపమంత్రి సర్దార్ బూటాసింగ్ నేడు, ఒకప్రశ్నాపూర్వక సమాధానంలో లోకసభకు తెలియజేశారు.

ఈ కర్మాగారం ఏర్పాటుకు 14.83 కోట్ల రూపాయల వ్యయమవుతుందని అంచనా వేశారు. సాలుకు సరిగ 13,600 నాలుగు చక్రాల వ్యాగన్‌ల మరమ్మతు ఈ కర్మాగారంలో జరుగుతుందని ఆయన తెలియజేశారు.

ఈ కర్మాగారం ఏర్పాటుకు విదేశీ సహాయం ఏదీ ఉపయోగించుకోవడం లేదని ఆయన చెప్పారు

రాయలసీమకు కృష్ణా జలాలు

ప్రభుత్వానికి కడప జిల్లా పరిషత్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, డిసెంబరు 4— శ్రీ బాగ్ ఒప్పందాన్ని పెంచనేఅవసరంవచ్చినా రాయలసీమలో సేద్యానికై కృష్ణా జలాలను పుష్కలంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి కడప జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేసింది.

రాయలసీమలో కరవు కాటకాలు ఏర్పడకుండా చేయడానికై కృష్ణాజలాలనుమళ్ళించవలసిన అవసరం ఎంతైనా కలదనిఅన్నారు.

కలరా నిర్మూలనకు చర్యలు

జిల్లాలో కలరా ప్రబలడంపైశ్రీసుబ్బన్న చేసిన సిఫార్సులు జనరల్ బాడీలో కలవరం తెచ్చాయి అయితే, జిల్లా అధికారులను సమావేశానికి పిలిపించి, విషయాలు తెలుసుకొనడం జరిగింది.

ప్రభుత్వ అనుమతి సూపరింటెండెంట్, మునిసిపల్ కమిషనర్ సమావేశానికి హాజరై కలరా వ్యాధి నిర్మూలించడానికి ఇంతవరకు గైకొన్న చర్యలను వివరించారు.

బియ్యం ధర పెరుగుదల

కడప పట్టణంలో బియ్యం కిలో ధర 3-50 రూపాయలనుంచి 4-25 రూపాయలకు పెరగడంతో ప్రజలు కడగండ్ల పాలవుతున్నారు.

వారంరోజుల వ్యవధిలో బియ్యం ధర విపరీతంగా పెరిగిపోయింది.

గిడ్డంగులలో సరకు పూర్తిగా నిల్వ లుంచేవరకు కొద్దిగా దిగుమతులు చేయవలసిందని బోర్డు వర్తకులు నిశ్చయించుకొనినట్లు తెలుస్తున్నది. అందువల్ల బోర్డు వర్తకులు దరను 3-50 రూపాయలనుంచి 4-25 కి పెంచినట్టు తెలుస్తున్నది.

కర్నూలు మెడికల్ కాలేజీ ట్యూటర్‌కు గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 4— కర్నూలు మెడికల్ కాలేజీలోని ట్యూటర్ ఇలాపేస్ ట్యూటర్ డాక్టర్ కె. శ్రీనివాస్ ఇదివరకు జంబోలో ఉన్నారు. శ్రీనివాస్ తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తున్నది. ఆయనకు శస్త్రచికిత్స జరగవలసి వుందని అనుమానిస్తున్నారు.

డాక్టర్ శ్రీనివాస్ ఉన్నారులేని సంఘటనపై పోలీసు విచారణ జరుగుతున్నది.

ఆర్. టి. సి. బస్ డ్రైవర్ ఆమరణ నిరాహార దీక్ష

తన ఉద్యోగాన్ని ఆర్. టి. సి. అధికారులు ప్రమాదంచేయనందుకు నిరసన ప్రకటిస్తూ డ్రైవర్ వెంకటరెడ్డి ఇక్కడి కర్నూలు బస్ స్టాండ్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించాడు.

తూర్పు జర్మనీ ప్రధాని శ్రీ సింథర్‌మన్ దంపతులు న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ దంపతులను కలుసుకున్నప్పటి ఫోటో

బొంబాయి హైలో అపారంగా పెట్రోల్ లభించే అవకాశం

పార్లమెంటు ఉభయసభలలో మంత్రి శ్రీ కె.డి. మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 3— బొంబాయి హైలో లభించిన పెట్రోల్ ఇంతవరకు ఇండియాలో లభించిన పెట్రోల్ గనులలోకి పెద్దదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు పార్లమెంటు ఉభయ సభలలోను ప్రకటించారు.

బొంబాయి హైలో తొలి దశలో 1976 మధ్య భాగం నుంచి సాలీనా పది లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ లభించగలదు.

బొంబాయి హై ప్రాంతంలో రెండు దావులలో లభించిన పెట్రోల్‌ను పరీక్షించగా తేలిన పరిశోధనను శ్రీ మాలవీయ నేడు వెల్లడించారు.

బొంబాయి హైలో లభించిన పెట్రోల్ "పనం స్వయంసమృద్ధి" సాధనకు దోహదం చేసుకునే అవకాశాన్ని ఆయన వ్యక్తపరచారు.

సముద్ర గర్భంలో మనకున్న పెట్రోల్ దావులన్నింటి కంటె బొంబాయి హైలో అత్యధిక పెట్రోల్ లభిస్తుందని శ్రీ మాలవీయ ప్రకటించినప్పుడు ఉభయ సభలలోని సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

బొంబాయి హైలో ఒక దాని నుంచి రోజుకు 1500నుంచి 2500 బారల్స్ క్రూడాయిల్ లభించవచ్చునని అన్నారు.

సముద్ర గర్భంలో పెట్రోల్ అన్వేషణ కృషిని ద్విగుణీకృతం చేయడానికి మరొక రెండు డ్రిల్లింగ్ నౌకలను అద్దెకు తీసుకొనడానికి సహజ వాయు, పెట్రోల్ కమిషన్‌కు అనుమతిచ్చినట్టు తెలిపారు.

కచ్ ప్రాంతంనుంచి బెంగాల్ ప్రాంతంలో పెట్రోల్

కచ్ మైదాన ప్రాంతం నుంచి బెంగాల్ మైదాన ప్రాంతం వరకు వున్న నువిశాల భూభాగంలో పెట్రోల్ లభించే అవకాశాలున్నాయని మంత్రి తెలిపారు.

అండమాన్

అండమాన్, నికోబార్ దీవుల పరిసర ప్రాంతం సముద్ర గర్భంలో కూడా పెట్రోల్ లభించే అవకాశం వుంది.

ప్రసాదం అనుకొని విషపూరితమైన లడ్డు తిన్న బాలుని మృతి

తిరుపతిలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, డిసెంబర్ 4— విషపూరితమైన లడ్డు తిని ఏడు సంవత్సరాల వయసు గల బాలుడు ఒకడు, శుక్రవారంనాడు ఇక్కడ మృతిచెందాడు.

తిరుపతి "పోస్టాఫీసులో పని చేస్తున్న గంగయ్య అనే వల్లవ తరగతి ఉద్యోగి పోస్టాఫీసులో ఒక లడ్డు ప్యాకెట్ నుంచి కొంతభాగం తీసుకొని ఇంటికి వెళ్ళాడు.

ఆ లడ్డూ వెంకటేశ్వర స్వామి ప్రసాదం అని అతను భావించాడు ఇంట్లో వాళ్ళు ఆ లడ్డూ తిన్నారు. వారికి సుస్తీ చేయడంతో అస్పత్రికి తీసుకొనివెళ్ళారు, బాలుడు త్రోవలోనే మరిపోయాడు. తల్లి, తండ్రి కోలుకుంటున్నారు.

సాగర్ శిక్షణ శిబిరానికి నిరాడంబరమైన ఏర్పాట్లు

హైదరాబాద్, డిసెంబరు 4— నాగార్జున సాగర్‌లో జనవరి 7, 8, 9 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ శిబిరం రహస్యంగా జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడొక ప్రకటనలో తెలియజేసింది.

శిబిరాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవకాంత బరువా ప్రారంభిస్తారు. ఈ శిబిరంలో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సభ్యులు, మంత్రులు, రాష్ట్రంలోని ఎ. ఐ. సి. సి. సభ్యులు, రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెసుకు చెందిన ఒక కార్యదర్శి, జిల్లా పరిషత్ చైర్మన్‌లు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్‌ల అధ్యక్షులు, సి. సి. సి. వివిధ విభాగాల ప్రతినిధులకు శిక్షణ ఇస్తారు.

శిబిరం నిర్వహణకు వివరాలను రూపొందించేందుకు డిసెంబరు రెండవ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గృహంలో రాష్ట్ర కాంగ్రెసు నాయకుల సమావేశం జరిగింది. ఎక్సయిజు మంత్రి శ్రీ వి. పుదుపోర్ కమలరెడ్డి అధ్యక్షతన ఆహ్వాన సంఘాన్ని ఆ సమావేశంలో ఏర్పాటుచేశారు.

శిబిరంలో పంచిపెట్టవలసిన కరపత్రాలు, బుక్‌లెట్ అంశాలను కూడా సమావేశంలో నిర్ణయించారు.

నిరాడంబరమైన పద్ధతిలో శిబిరం నిర్వహణకు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు పి.సి.సి. విడుదలచేసిన ప్రకటనలో తెలియజేశారు.

విశాఖలో రెండు వర్గాల విద్యార్థుల సంఘర్షణ

మహిళల టెన్నిస్ పోటీల సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్టణం, డిసెంబరు 4— ఈరోజు ఉదయం అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టెన్నిస్ పోటీలు ఢిల్లీ, బెంగుళూరు విశ్వవిద్యాలయాల మధ్య సెమీఫైనల్స్ సింగిల్స్ పోటీ జరుగుచుండగా, రెండు వర్గాల విద్యార్థుల మధ్య కొట్లాట జరిగింది.

దీనితో అకస్మాత్తుగా ఆట నిలిచిపోయింది. ఆటను తిలకిస్తున్న మహిళలు, ఇతర విశ్వవిద్యాలయాల ఆటగాళ్ళు భీతహులై ఒక ప్రక్కకు పరుగెత్తిపోయారు.

ఈ ఉదయం 8-20 గంటలకు ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన కుమారి కిరణ్ ఎక్సెల్, బెంగుళూరు విశ్వవిద్యాలయానికి చెందిన కుమారి త్యోతి రాణిల సింగిల్స్ పోటీ ఆడుతుండగా సుమారు 9.45 గంటలకు హఠాత్తుగా కొట్లాట ప్రారంభమైంది.

పెండాల్ ప్రైవేటులోపలికి కొంతమంది విద్యార్థులు ప్రవేశించారు. సుమారు 20 నిమిషాలపాటు జరిగిన ఆ కొట్లాటలో కుర్చీలు, టేబుళ్లు ఉపయోగించారు. పలువురికి గాయాలు తగిలాయి. అయితే, ఎంతమంది గాయపడింది వెంటనే తెలియలేదు.

కుర్చీలు విరిగిపోవడం ఆశ్చర్యాయి. మధ్యలో వున్న కొద్దిమంది పోలీసు సిబ్బంది పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు. విశ్వవిద్యాలయం అధికారులే పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. అందాంధ్రవీధి సంఘటనలు జరగకుండా పోలీసు పోలీసులు అవరణలో గస్తీ తిరుగుతున్నారు.

విశాఖపట్టణానికి ఇతర ప్రాంతాల అతిథులు విశ్వవిద్యాలయం ఆవరణలోనే వసతి ఏర్పాటు చేసిన గదులకు వెళ్ళిపోయారు. అతిథులు ఎప్పుడు ప్రారంభమయింది తెలియలేదు.

రెండువర్గాల విద్యార్థుల మధ్య లోగడ వున్న కక్షలు ప్రస్తుత సంఘర్షణకు కారణమని అనుకుంటున్నారు.

రాష్ట్రంలో చేనేత కార్మికుల దుస్థితి

కాకినాడ సమావేశంలో శ్రీ ప్రగడ కోటయ్య ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, డిసెంబర్ 4— చేనేత సహకార సంస్థలు, ఇతర చేనేత వస్త్రాల ఉత్పత్తిదారుల పెట్టుబడులు చేనేత వస్త్రాల నిల్వలు పేరుకొని పోవడంతో స్తంభించిపోయాయని, దీనివల్ల రాష్ట్రంలోని వేలాది చేనేత కార్మికులు పస్తులతో బాధలు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే ముందుకు వచ్చి వారిని ఆదుకోవాలని శాసనసభ్యులు సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ ప్రగడ కోటయ్య విజ్ఞప్తి చేశారు.

శ్రీ కాసిన వెంకటరత్నం అధ్యక్షతన ఇక్కడి జరిగిన తూర్పుగోదావరి జిల్లా చేనేత కార్మికుల కాంగ్రెసు సమావేశంలో శ్రీ కోటయ్య ప్రసంగించారు.

సుమారు వెయిన్నొక్క రూపాయల విలువ చేసే చేనేత వస్త్రాలు, ఎత్తుపన్నాల నిల్వలు పేరుకొని పోవడంవల్ల చేనేత రంగంలో ఏర్పడిన విషమ పరిస్థితిపట్ల ఈ సమావేశం ఆందోళన వ్యక్తంచేసింది.

చేనేత వస్త్రాల నిల్వలను కొనుగోలు చేయడానికి వీలుగా ఎగుమతి చేనేత సహకార సంస్థలకు పన్నులేని స్వల్పకాలిక ఋణాలను మంజూరుచేయాలని ఈ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

కేరళ ప్రభుత్వంలో ముస్లిం లీగ్ మంత్రి శ్రీ కె. అబూబాకర్ రాష్ట్రపతి డిసెంబర్ మాసపు తేదీన మాట్లాడుతూ, కాంగ్రెసులో అసమ్మతి వర్గాల విభేదాలు లోగడ వున్నంత తీవ్రంగా లేవని ప్రకటించినట్టు తెలియవచ్చింది.

విజయవాడలో స్త్రీలకు మరొక జూనియర్ కాలేజి

బిషప్ అజరయ్య హైస్కూలు స్థాయి పెంచడానికి విద్యా శాఖమంత్రి సమ్మతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 3— బిషప్ అజరయ్య విద్యాసంస్థను జూనియర్ కళాశాలగా మార్చడంలో ప్రభుత్వ సహకారం లభించగలదని, అయితే, ఆ కళాశాలలో "హోం సైన్సు"ను పెడితే పనులెంతనే అనుమతి ఇవ్వగలమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ పండరి వెంకట కృష్ణారావు నేటి సాయంత్రం ఇక్కడి బిషప్‌అజరయ్య శతజయంతి ఉత్సవ సంవత్సరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు.

నిధుల కొరత దృష్ట్యా ఈ సంవత్సరం 50 వేల రూపాయలు, వచ్చే సంవత్సరంలో మరి 50 వేల రూపాయలు చేసేటట్లయితే దీనికి చేయాలని అయన అన్నారు.

పాఠశాలను బిషప్‌అజరయ్య వెంటనే జూనియర్ కళాశాల అని నామకరణం చేయడం మంచిదని ఆయన సూచించారు.

బలహీనవర్గాలను ముఖ్యంగా బాలికలను విద్యావంతులు చేస్తూ సరిపోరాన్యతను పొందడంలో కృషిచేస్తున్నందుకు అయన మెచ్చుకోవలసిందిగా అధికారులను కోరారు.

సమావేశానికి బిషప్ ఎస్. డి. ఆనందరావు కొమ్యూల్ అధ్యక్షత వహించారు.

అజరయ్య స్కూలు చేసినటువంటి అభివృద్ధి కరస్పాండెంటు కార్యదర్శి శ్రీమతి డి.టి. మహాలక్ష్మి మంత్రికి వివరించారు. ఈ సమస్యపై హైస్కూలుకు జూనియర్ కళాశాలగా మార్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.

శ్రీయుతులు కొల్లుగుడ్డి మధుసూదనరావు, దుర్గాప్రసాద్ కుటుంబరావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మణిపూర్‌లో కొత్త ప్రభుత్వం

ఇంఫాల్, డిసెంబరు 3— తనను మంత్రివర్గం ఏర్పాటుకు అనుమతించాలని గవర్నర్‌ను కోరినట్టు కొత్తగా ఎన్నికైన రెబెల్ కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ నాయకులు రాజకుమార్ దోరేంద్రసింగ్ నేడు తెలిపారు.

శ్రీ సింగ్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకులు కూడా.

నిలుగురు కాంగ్రెసు మంత్రులిచ్చిన రాజీనామాలను గవర్నర్ ఆమోదించారు.

ప్రభుత్వాలు హైస్కూలు పురోగతిని వివరించారు.

ప్రదానోపాధ్యాయిని శ్రీమతి ఉమ సందర్శన సమర్పణ చేశారు.

సభానంతరం శ్రీమతి టి. కృష్ణకుమారి పర్యవేక్షణలో కుమారి కాకుమారి విమల అమ్మాయిలవర్గ పార్టీచే మళయాళపు నృత్యం, క్రీస్తు నృత్యనాటికను దాలికలచే ప్రదర్శించారు.

పాట్నాలో వందమంది ఛాత్ర సమితి కార్యకర్తల అరెస్టు

ఉభయ శాసనసభల సమావేశాలు ప్రారంభం

పాట్నా, డిసెంబర్ 4— బిహార్ రెవిన్యూ మంత్రి అనే లోపలపద్ధ నేటి ఉదయం ఉరేగింపుగా వెడుతున్న భద్రత, జనసంఘర్ష సమితులకు చెందిన వందమంది కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు.

నేడు శీతాకాల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా అసెంబ్లీ గేట్ల వద్ద సత్యాగ్రహం చేయడానికి మీదు తున్నట్టు సమితివర్గాలు తెలిపాయి. అసెంబ్లీకి వచ్చే లోపలనుంచి నేటి ఉదయం నుంచి పోలీసు గస్తీ ఏర్పాటు చేశారు.

బీహార్ అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో స్పీకర్ శ్రీ హరి నాథ్‌మిశ్రా, శాసనమండలిలో శాశ్వతాధిక అధ్యక్షుడు డాక్టర్ రాంగోవింద సింగ్ అధ్యక్ష స్థానాలలో కూర్చున్నారు.

ఉభయసభలు శ్రీ వి. కె. కృష్ణమీనన్, ఎం. ఎల్. సి. అబ్దుల్ అహ్మద్ మహమ్మద్ నూర్, హుడా మంత్రి శ్రీ జగదేవ్ ప్రసాద్, రాంజతన్‌సింగ్, భాదేరావ్‌సింగ్, తాజముల్ హుస్సేన్ శ్రీమతి సుచేతా కృపలానీ, మృదుల సరాబాయ్, మృతిపట్ల సంతాపం ప్రకటించాయి

అవిశ్వాస తీర్మానాలు

గవర్నర్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం, వాయిదా తీర్మానం తనకు చేరినట్టు అసెంబ్లీ స్పీకర్ శ్రీ హరినాథ్ మిశ్రా చెప్పారు.

అయితే, తీర్మానాల వివరాలను, ప్రతిపాదించిన వారి పేర్లను ఆయన చెప్పలేదు. ఈ తీర్మానాలను రేపు చేపట్టగలనని ఆయన చెప్పారు.

రష్యా టెలివిజన్ బృందం సామగ్రి స్వాధీనం

బీహార్ అసెంబ్లీ సమావేశం ప్రారంభంరోజు దృశ్యాలను చిత్రీకరించడానికి వచ్చిన రష్యా టెలివిజన్ బృందానికి చెందిన కెమెరాలు, ఫిల్ములను స్పీకర్ శ్రీ హరినాథ్‌మిశ్రా ఆదేశం మేరకు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ విషయంపై సభలో గందరగోళం జరగడంతో స్పీకర్ పై చర్య తీసుకున్నారు.

సభా కార్యక్రమాలు ప్రారంభంకావడానికి ముందు టెలివిజన్ బృందానికి చెందిన ఇద్దరు సభ్యులు సభలోకి వచ్చి కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులపైపు రెండు ఫొటోలు తీశారు. స్పీకర్ రావడానికిముందే వారు బయటకు వెళ్ళిపోయారు.

స్పీకర్ తమ స్థానంలో కూర్చోగానే శ్రీ రాంజీవన్‌సింగ్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి, సోవియట్ టెలివిజన్ బృందం చిత్రాలు తీయడానికి అనుమతించడం పట్ల నిరసన తెలిపారు.

శ్రీ సింగ్ వాదనను శ్రీ జార్జ్‌ఫర్ తిరస్కరించారు.

ఈ బృందం కేంద్ర ప్రభుత్వం అనుమతిపై పాట్నా వచ్చింది. వారికి స్పీకర్ కూడా అనుమతి నిచ్చారని శ్రీ భోలాసింగ్ ఆరోపించారు. గతంలో ఇటువంటి సంఘటనలు జరగలేదన్నారు.

వారు ఫొటోలు తీసుకోడానికి అనుమతించడంవలనేగాక కేంద్రం తనను కోరిందని, వారు సభ వెలుపల సభ్యులను ఫొటోతీయగలరని తాను భావించానని స్పీకర్ శ్రీ మిశ్రా అన్నారు.

వారి ఫిల్ములు స్వాధీనంచేసుకుని, సమస్యను అన్ని విధాల పరిశీలించిన పిదప విడుద

సూర్యాపేట సమితిలో 'జయంతి' హరిజన కాలనీ

రెవిన్యూమంత్రి శ్రీ నరసారెడ్డిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, డిసెంబరు 4— ఇక్కడికి 44 మైళ్ళదూరాన వున్న సూర్యాపేట సమితిలో అయగుంటా గ్రామంలో నిర్మించిన జయంతి హరిజన కాలనీ (ఇళ్ళపేటనీ)కి రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఇటీవల గ్రామం బోర్వపం చేశారు. తదనంతరం మంత్రి మరి ఇరువురు గిరిజనులకు 74 పట్టాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ పంచాయతీ రాజ్ సంస్థలు గ్రామీణ ప్రాంతాల ప్రజల సహకారం లేనిదే అనుకున్నంత మేరకు ఫలితాలు పొందలేనేనే అభిప్రాయం మనగలుగుతాయని. స్థానిక స్వయంప్రత్తం పల్లె గ్రామాల ప్రజలలో విశ్వాసం పెంపొందించడం అవసరం అని అన్నారు.

పభుత్వ శాసనసభ్యుడు శ్రీ పి. వెంకటనుబ్బయ్య అధ్యక్షత వహించారు.

గ్రామం సర్పంచ్ శ్రీ జి. వెంగళయ్య దట్టి, ఆంధ్ర యువజన సంఘానికి చెందిన శ్రీయుతులు పి. బలరామయ్య, వి. బాలసుందరం, పి. నాగభూషణం, వి. ముద్దు కృష్ణారెడ్డి, మంత్రి శ్రీ నరసారెడ్డికి స్వాగత సన్మాన పత్రాలు సమర్పించారు.

సూర్యాపేట తాలూకాలో పెంచిరిగుల్లో వున్న ఇరిగేషన్ పథకాలు చేపట్టటానికి సమితి అధ్యక్షులు శ్రీ బద్దెపూడి వీరారెడ్డి మంత్రిని కోరారు.

ఫీల్డ్ పనుల్లో జరిగిన అక్రమణలు తొంగిందడానికి ఇరిగేషన్ పథకాలు కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకునేట్టు చూడాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అనం భక్తవత్సలరెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ విధానాలు, కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడ్పడాలని ఆయన ప్రజలను కోరారు.

శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రెండు నెలలలో పంచాయతీ భూములకు పట్టాలయిచ్చే కార్యక్రమం పూర్తికావడానికి రెవిన్యూ అధికారులు తగు తర్యాదు తీసుకునేటట్టు చూడాలని మంత్రిని కోరారు.

రాష్ట్ర మంత్రి శ్రీ నరసారెడ్డి సూర్యాపేట లోని హరిజనులు గిరిజనులకు 156 పట్టాలను పంచిపెట్టారు.

అలాగేనవర్గాలకు చెందిన 230 మందికి ఇళ్ళస్థలాల పట్టాలను ఇచ్చారు.

మంత్రి శ్రీ నరసారెడ్డి నెల్లూరు, కామ్మనేటూరు, గొల్లపల్లి, పుట్టపుదాణ వారి కంట్రోల్ గ్రామాలలోని వీధి దీపాలకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షత వహించారు. విద్యుత్ శక్తికాక డి. ఇ. శ్రీ వి. లక్ష్మణయ్య (నెల్లూరు) నివేదికను చదివారు.

మంత్రి గూడూరు, కోట పంచాయతీ సమితులలోని వివిధ ప్రాంతాలలో జరిగిన సభలలో ప్రసంగించారు.

అంకగుంటూరు గ్రామంలో ఆయనకు స్థానిక ప్రజలు ఘనస్వాగతం ఇచ్చారు.

గూడూరు సమితి కార్యాలయంలో జరిగిన సమితి సభ్యుల సమావేశంలో మంత్రి శ్రీ నరసారెడ్డి మాట్లాడారు.

ఆయనకు వాల్మెంటు సభ్యుడు శ్రీ ఎన్. జార్జ్ నరేడ్డి స్వాగతం చెప్పారు. సమితి అధ్యక్షులు శ్రీ సి. సి. ఆర్. గోపాల రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఓ. వి. సుబ్బయ్య, వి. రామచంద్రారెడ్డి మాట్లాడారు. సమితి వి. డి. ఓ శ్రీ కె. సుందర్ సింగ్ వందన సమర్పణ చేశారు. మంత్రి శ్రీ పి. నరసారెడ్డి కోటలో పంచాయతీ సమితి సభ్యుల సమావేశం ప్రసంగించారు. 35 మంది గిరిజనులకు గుడిసెల గ్రాంట్లను పంచిపెట్టారు. కోట సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. సి. రెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు. అనంతరం మంత్రి శ్రీ పి. నరసారెడ్డి జిల్లా అధికారులతో తర్పుడు జరిపారు.

లారీ ఢీకొనగా ఒకని మృతి

విశాఖజిల్లా మర్రిపాలెంవద్ద దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్టణం, డిసెంబరు 4—గోపాల పట్నం వైపు వెడుతున్న లారీ ఒకటి మొన్న మర్రిపాలెం వద్ద శ్రీ మీ దేవుడు అనే వ్యక్తిని ఢీకొనగా అతను గాయాలతో అసువులలో ఒదిగిపోయాడు. లారీ డ్రైవరు శ్రీ ఎస్. వి. హనుమంతరావును అరెస్టు చేసి, తర్వాత బెయిల్‌పై విడుదలచేశారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. అన్నల స్వామి కేసు దర్యాప్తుచేస్తున్నారు.

ఏడుగురు విదేశస్తులపై చార్జిషీటు

కొంతకాలంక్రితం ఇక్కడి హోటల్‌లో వర్షినర్ ధ్వంసంచేసినందుకు అరెస్టయిన ఏడుగురు విదేశీయులపై ఐ. పి. సి. 147, 427 సెక్షన్‌క్రింద ఇండియా వచ్చేందుకు వీళ్ళకు లేదన్న ఆరోపణపై చార్జిషీటు దాఖలుచేశారు. ఈ నెల తొమ్మిదవ తేదీ వరకు వారిని జుడిషియల్ కస్టడీలో వుంచవలసిందిగా మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

వన్‌టౌన్ లా అండ్ ఆర్డరు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. సాయిబాబా కేసు దర్యాప్తు చేసి, ఛార్జిషీటు పెట్టారు.

రైల్వే ఫుట్‌బాల్ టోర్నమెంట్

మొన్న ఇక్కడ పూర్తయిన రైల్వే ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ చేతీయ వార్షిక పోటీలలో సైనిక్స్‌లో సైగాగ్ బోర్డ్స్ జట్టు, ఆగ్నేయ రైల్వే జట్టుపై 4-3 గోల్లతో గెలవగలిగింది. ఈ ఏడాది కెప్టెన్ గోకుల్‌కుమార్ శ్రీ కె. లక్ష్మణరావు ఎన్నికయ్యాడు.

ఇదీ భారతం!

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 4— ఓరుగల్లు జిల్లాకు ఆనుకొని వున్న ఏనాడ గ్రామంలో హరిజన, గిరిజనులు, తదితర "తక్కువ కులాలవారు" ఇప్పటికీ చెప్పులు వేసుకొని, గొడుగు పట్టుకొని వీధులలో నడవకూడదనే ఆంక్షలు వున్నాయట.

ఈ విషయాన్ని ప్రజాకవి కవయిత్రి శ్రీ రాజకొండ విశ్వనాథశాస్త్రి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. వారా పరింగాచేస్తే కొందరు అగ్రహించారట సహాంబువ అన్నారు.

ఉస్మానియాలో పి. జి. కోర్సులకు రద్దీ పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెం బరు 4— ప్రవేశ పరీక్షలు వున్నప్పటికీ ముప్పైన్నూటా చేసంత సంఖ్యలో ఈ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశానికి ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తు చేసినట్లు ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం శాఖ నిర్వహించిన ఒక సర్వేలో వెలిసింది.

అట్టు, కామర్స్, ఎడ్యుకేషన్, సైన్సు ఇంజనీరింగ్‌లో ప్రవేశానికి 20 వేల మంది పైగా దరఖాస్తులు పెట్టారు. వీరిలో 15 వేలమంది పరీక్షలకు హాజరైనారు. తదనంతరం కేవలం 2183 మందికే ప్రవేశం లభించింది.

రేస్‌కోర్సు కార్యాలయంలో కెమెరా దొంగతనం

హైదరాబాద్, డిసెంబర్ 4— పబ్లిక్ పేటలోని రేస్‌కోర్సు కార్యాలయం నుంచి పోలా పినిక్ కెమెరాను దొంగిలించిన వ్యక్తిని పోలీసులు నాలుగు రోజుల క్రితం అరెస్టుచేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పెట్టగా ప్రత్యేక తప్పిదం కింద హెచ్చరించి వదిలివేశారు.

నగరంలోని ఒక ఫోటోస్టుడియోలో పని చేస్తున్న అవ్యక్తి మారుపేరుతో చెప్పుతో కార్యాలయంలోకి ప్రవేశించి కెమెరా విడిభాగాలను ఒక్కొక్కటిగా మొత్తం నాలుగు రహస్యంగా దొంగిలించాడట. కెమెరా విలువ 25 వేలని తెలుస్తున్నది.

ఉస్మానియా బి. ఇడి పరీక్షలు వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 4—ఈ నెల 9వ తేదీన ప్రారంభం కావలసి వున్న బి.ఇడి; ఎం.ఇడి పరీక్షలను వాయిదావేస్తున్నట్టు యూనివర్సిటీ, అధికారులు ప్రకటించారు. పరీక్షలు జరిగే తేదీని మళ్ళీ ప్రకటిస్తారు.

సిల్కు సహకార సంస్థల సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 4— ఉప్పల్, సిల్కు. సహకార సంస్థల సమావేశం ఈ నెల అయిదవ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ఇక్కడి ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కృష్ణులు అధ్యక్షత వహిస్తారు. ఖాదీ, గ్రామోద్యోగ కమిషన్ సభ్యుడు శ్రీ రాడ్ కిషన్‌జీ ముఖ్య అతిథిగా వస్తారు.

డాక్టర్ ఆంజనేయులు సస్పెన్షన్ ఉత్తర్వు

రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 4— నెల్లూరు జిల్లా, దామూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. ఆంజనేయులు పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చెన్నకేశవరెడ్డి అనుమతించి, డాక్టర్ ఆంజనేయులును సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును రద్దుచేశారు.

ఆ డాక్టరుపై స్థానిక శాసనసభ్యుడు శ్రీ ఎన్. వెంకటరత్నంనాయుడు చేసిన కొన్ని ఆరోపణల విషయంలో దర్యాప్తు పెండింగులో వుంది. డాక్టరును సస్పెండ్ చేయవలసిందన్న ప్రభుత్వం ఆదేశంపై వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ అక్టోబర్ ఒకటవ తేదీన డాక్టర్ ఆంజనేయులును సస్పెండ్ చేశారు.

డాక్టరు సరిగా అస్పత్రికి రాడని, ప్రజలు మందులు ఇవ్వడం లేదని శాసన సభ్యుడు ఫిర్యాదు చేశారు.

నెల్లూరు డి. ఎం. హ. అర్థాత్మ కేసి డాక్టరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందుకు బదిలీ చేయవలసిందని వైద్యశాఖ డైరెక్టర్‌కు సిఫారసు చేశారు. డైరెక్టర్ తరఫున ప్రదేశక పంపవలసిందని కోరగా డాక్టర్ తన అభిప్రాయాలను వివరించినట్టు డి. ఎం. హ. తిరిగి తెలియచేశారు. దానితో డైరెక్టర్ డాక్టరును ప్రభుత్వం సస్పెండ్ చేశారు. అయితే ఆ డాక్టరుపై శాసనసభ్యుడు అభిప్రాయం ఫిర్యాదులు చేయడంతో ఆ డాక్టర్ పట్ల క్రమశిక్షణ ప్రభుత్వం ఆదేశించింది.

శాసనసభ్యుడు తీసుకొనివచ్చిన వారికి సభ్యుడు మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి తాను సిఫారసిచేసినట్టుగా, అతను అలా వ్యవహరిస్తే భావంలో ఫిర్యాదులు చేశారని ఆ డాక్టర్ తన రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రమేయ స్థితిలో గుమస్తాలు తప్పని చేర్చారనీ, ఆరోపణ నిస్సారమైనదనీ ఉత్తర్వును రద్దుచేసింది.

న్యూఢిల్లీలో అఖిలభారత పశు ప్రదర్శనంలో ఒక ఒంగోలుజాతి ఎద్దును చెయ్యకుంటున్న రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్

మరమ్మతులకై ఏప్రిల్ 30న కె. సి. కెనాల్ మూసివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 4— కర్నూలు-కడప కాలువను వార్షిక మరమ్మతులకోసం వచ్చే ఏప్రిల్ 30వ తేదీన కట్టివేయడం జరుగుతుందని కర్నూలుజిల్లా కలెక్టర్ శ్రీ కె. కోసలరాం ప్రకటించారు. రాబోయే పైర్లకోసం ఏప్రిల్ 24వ తేదీ వరకు ఈ కాలువ నీటిని విడుదల (వస్తే) చేయడం జరుగుతుందని. పెద్ద ఆయకట్టు కాలువలు, కెనాల్ బ్రాంచ్ ప్రాంతాల పొలాలకు ఈ నీటిని సక్రమం చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏప్రిలు వర్షాభావ, కాయలకుల్లు బాలూరాలలో పొలాలకు నీరు అందగలదని అన్నారు.

కర్నూలులో థర్మల్ స్టేషన్

కర్నూలు ప్రాంతంలో పరిశ్రమలు, వ్యవసాయం శీఘ్రగతిని అభివృద్ధి చెందడానికి వీలుగా ఇక్కడ ఒక థర్మల్‌స్టేషన్ ఏర్పాటుచేయవలసిన అవసరం వున్నదని రాయలసీమలో అభివృద్ధి బోర్డు చైర్మన్ శ్రీ కె. బి. నరసన్న ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

రాయలసీమ ప్రాంతంలో తలపెట్టిన పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలగురించి ఆయన ప్రస్తావించి కర్నూలు ప్రాంతంలో 17 కోట్ల ఖర్చుతో 95 పరిశ్రమలను ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. శ్రీ శైలం హైడల్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికావడానికి మరి కొంతకాలం పడుతుందని కర్నూలు సమీపాన ఒక పేపరు మిల్లు ఏర్పాటు అవుతుందని శ్రీ నరసన్న పేర్కొన్నారు.

వీటి అన్నిటికీ అవసరమయ్యే విద్యుత్తును సక్రమం చేయడానికి పవదమగా వాట్ల నుంచి 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే శక్తి కలిగిన థర్మల్ స్టేషన్‌ను ఇక్కడ స్థాపించడం అవసరం అని అన్నారు.

ఈ థర్మల్ స్టేషన్ ఏర్పాటు చేయవలసిన అవసరం గురించి కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పేందుకు గట్టిగా ప్రయత్నిస్తానని శ్రీ నరసన్న తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో మాట్లాడిన తరువాత కేంద్ర నీటి వనరులు, విద్యుత్ శక్తి శాఖల సహాయ మంత్రి శ్రీ కె. పి. పంత్‌ను కలుసుకొని ఈ విషయం గురించి మాట్లాడతానని అన్నారు. జిల్లాలో ఖనిజాల ప్రాతిపదికపై కొన్ని పరిశ్రమలను త్వరలో ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతాయని అన్నారు.

అనంతపురం జిల్లాలో ఉన్నిపరిశ్రమ అభివృద్ధికై గొర్రెల పెంపకం కేంద్రాన్ని ప్రారంభించడానికి కేంద్ర అడవుల మంత్రిత్వశాఖ కోటి 40 లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరుచేసిందన్నారు. కేంద్ర పరిశ్రమలు, సివిల్ సప్లయిస్ శాఖ సహాయ మంత్రి శ్రీ శర్మ ఇచ్చిన హామీని గురించి ప్రస్తావించారు.

రేపటి, కర్నూలుపట్టణాలలో ప్రారంభించే కొత్త పారిశ్రామిక సంస్థల గురించి శ్రీ నరసన్న వివరించారు.

రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి తన పెట్టిన పథకాలు, కార్యక్రమాల అమలుకు కేంద్రం అనుమతి లభించేటట్టు చూస్తానని అన్నారు.

ధర్మవరం తాలూకా యూత్ కాంగ్రెసు అధ్యక్షులు ఇక్కడ రాయలసీమ అభివృద్ధిబోర్డు అధ్యక్షులు శ్రీ నరసన్నను కలుసుకొని అందజేసిన ఒక మెమొరాండంలో అనంతపురం ఇంజనీరింగ్ కాలేజీలో మహిళా అభ్యర్థులకు సీట్లు దొరకని విషయాన్ని తెలియచేశారు. కాకినాడలోవలె అనంతపురం ఇంజనీరింగ్ కాలేజీలోకూడా మహిళా అభ్యర్థులకు సీట్లు లభించేటట్టు చూడాలని విజ్ఞప్తి చేశారు.

కర్నూలు జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీ

దొండాయి సంస్థకు లైసెన్సు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 4— ఏటా ఎనిమిది లక్షల టన్నుల ఉత్పాదక శక్తితో సిమెంటు ఉత్పత్తి చేయడానికి కర్నూలు జిల్లా, గనిమిట్టగుడెం వద్ద ఒక కొత్త పారిశ్రామిక సంస్థను దొండాయి బ్రదర్స్ కంపెనీ లిమిటెడ్ అనే సంస్థకు ఇవ్వడానికి కేంద్ర పరిశ్రమల శాఖ లైసెన్సు మంజూరు చేసింది.

ఈ సంస్థ పెట్టుబడుల్లో దాదాపు 1000 మందికి ఉపాధి సౌకర్యాలు లభిస్తాయి.

పల్లెలు - బస్తీలు

హిందూపురం

శ్రీ వాసవీ ధర్మశాలలో స్థానిక రాయల కళాసమితి ఆధ్వర్యాన రెండు రోజులపాటు చిత్రలేఖనం, హస్తకళల ప్రదర్శనను ఇటీవల ఏర్పాటుచేశారు. పలువురి పాటలు ప్రదర్శనను తిలకించి, హస్తకళపట్ల కృషి అనక్తిని ప్రకటించారు.

సూర్యాపేట

నల్లగొండలో జవారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి ఈ నెల 26న సూర్యాపేట సమితిలో వి దందుపట్ల గ్రామంలో జవారి ఎరువులు ఉపయోగించే రైతుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి నందుపట్ల గ్రామం సర్పంచ్ శ్రీ పి. చెంద్రారావుగారు అధ్యక్షత వహించారు.

వేములవాడ

భారతీయ లోక్‌దళ్ నాయకులు శ్రీ రాంనేవర్ యాదవ్ మృతికి ఆంధ్రప్రదేశ్ బ్యాక్వర్డ్ క్లాసెస్ మహాసభ అధ్యక్షులు శ్రీ గొపర్సన్ యాదవ్ తమ సంతాపాన్ని తెలియజేశారు.

బరంపురం

స్థానిక సాహితీసంస్థ 'వికాసం' దత్తర్ వార్షికోత్సవం ఇటీవలజరిగినది. శ్రీరాంకోట పాండురంగారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం నిటీ హైస్కూలులో నాలుగు గంటలసేపు సభ్యులతో క మిటీ సమావేశం జరిగింది. సాయంత్రం ప్రకాశం హాలులో జరిగిన బహిరంగ సమావేశం మహారి దేవి నృత్యప్రదర్శనతో ప్రారంభం అయినది. మహారి పుష్పవేణి, శ్రీ సహదేవరావు పాటలుపాడారు. ఈ ఏడాది వికాసం కృషి నరశిని కార్యదర్శి శ్రీ జాతిరాజు వివరించారు. బోటీలలో బహుమతి పొందిన కవితల పఠనం తదుపరి అధ్యక్షులు డాక్టర్ ఉప్పల లక్ష్మణరావు బహుమతి ప్రదానం చేశారు.

శ్రీకాళహస్తి

స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఆంధ్ర సారస్వత సంఘం ఆధ్వర్యాన శ్రీ ఎల్. భాస్కర్, శ్రీ జి. తిరువెంగనాథమ్ అధ్యక్షతన అష్టావధానం చేశారు. శ్రీమతి జ్ఞాన మణి స్వాగతం పలికారు.

సర్వశ్రీ మన్నవ భాస్కరనాయుడు, శ్రీమతి పద్మావతి, వెంకటమణి, వి. శుభవారెడ్డి, జి. నడిపినాయుడు, శ్రీమతి టి. రామమ్మ, టి. నటరాజన్, డి. శ్రీనివాసరావు పృచ్ఛకులుగా వ్యవహరించారు.

శ్రీ సి. జమదగ్నిశర్మ అవధానిని ఆశీర్వదించారు.

కోటబొమ్మాళి సమితి బడ్జెట్టు వివరాలు

కోటబొమ్మాళి, డిసెంబరు 4— శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల సమితి ప్రెసిడెంటు శ్రీ రోణంకి సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది. వి. డి. ఓ. శ్రీ ఎన్. ప్రభాకరరావు 1974-75 సవరణ బడ్జెట్టును, 1975-76 అంచనా బడ్జెట్టును ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సవరణ బడ్జెట్టు ప్రారంభ నిల్వ రు. 2,49,100లు కాగా మొత్తం ఆదాయం రు. 21,77,300 లుగా, మొత్తం ఖర్చు రు. 21,39,104 లుగా చూపారు.

1975-76 అంచనా బడ్జెట్టు ప్రారంభ నిల్వ రు. 2,87,399 లు కాగా మొత్తం ఆదాయం రు. 21,00,210 లుగా, మొత్తం ఖర్చు రు. 20,70,500 లుగా చూపారు. ప్రాథమిక విద్యాభివృద్ధికి రు. 12,13,300లు సమాజాభివృద్ధి కార్యక్రమాలకు రు. 14,340 లు, వైద్యం-ప్రకారోగ్యం కార్యక్రమాలకు రు. 89,440 లు, రహదారుల అభివృద్ధికి రు. 17,500లను వీటు కేటాయించారు.

ఒకే కాన్పులో ముగ్గురు శిశువుల జననం

జన్నవారం కాలూరా గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, డిసెంబరు 4— బోధన్ తాలూకా జాన్కంపేట్ పల్లెలో ఒక పేద ఇటీవల ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించారు. ఈ శిశువులలో ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకుపిల్లవాడు వున్నారు.

తూర్పు గోదావరి, విశాఖ జిల్లాలలో ముఖ్యమంత్రి పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 4— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు డిసెంబరు నెల 8వ తేదీన ఇక్కడనుంచి విశాఖపట్నం చేరుతారు. అదేరోజు అక్కడ పోలా ప్రాంతాలను సందర్శిస్తారు. అదేరోజు సాయంత్రం అదే గంటలకు ఆంధ్ర యూనివర్సిటీ స్వాతంత్ర్యోత్సవ మహోత్సవంలో జరిగే "సివిక్ టీ" కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. మరుసటి ఉదయం ఎనిమిది గంటలకు విశాఖపట్నంలో బుల్లయ్య కళాశాల శతవార్షికోత్సవం చేస్తారు. ఉదయం పది గంటలకు సర్క్యులర్ లంగ్రవ్రతకేంద్ర టూరిస్ట్ లిమిటెడ్ శంకుస్థాపన చేసి, అనంతరం 11-30 గంటలకు సీపీరంగ సభలో ప్రసంగించి, ఏడవ నగరంలో ఒక బహిరంగ సభలో మధ్యాహ్న సాయంత్రం ఆయిదు గంటలకు విశాఖపట్నానికి తిరిగి వస్తారు.

డిసెంబర్ 9వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు తుని లో జిల్లా పరిషత్ హైస్కూలు రజతముఖ్యమంత్రిపారు. పోత్సవం చేస్తారు. తదుపరి 9-15 గంటలకు అర్బన్ సర్వం శ్రీ సత్య నారాయణ స్వామి దేవాలయాన్ని సందర్శిస్తారు. పది గంటలకు ప్రత్తిపాడులో జాలూరా హైస్కూల్ కార్పొరేట్ హైస్కూలుకు ప్రారంభోత్సవం చేస్తారు. 11-30 కు కొండెవరంలో హరిజనులకు నివేశనస్థలాల పట్టాలు పంచిపెడతారు. సాయంత్రం మూడు గంటలకు కాకినాడలో చెరువు. మూగవారి పాఠశాలను సందర్శిస్తారు. 3-15 కు కాకినాడలో ఐ డి యల్ రిగ్రీ కాలాలను, నాలుగు గంటలకు ఓపెన్ ఎయిర్ థియేటర్‌కు ప్రారంభోత్సవాలు చేస్తారు. 4-30 గంటలకు ఎస్.ఆర్.వి.ఎం.టి. సంస్థానపుకు శ్రీ ఎస్. సత్యనారాయణ సన్మానసభలో పాల్గొంటారు. సాయంత్రం 5-30 గంటలకు కాకినాడ పోర్టువద్ద పౌర జనప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. మరుసటి వేలంగిలో సందాయత్రీ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. 10-30 గంటలకు అత్రేయపురంలో హైస్కూలు రజతోత్సవ సభలకు అధ్యక్షత వహిస్తారు. కొత్తపేట, గద్దనపల్లి, పెద్దాపురం తాలూకాలను సందర్శించి ఏలేరు రిజర్వాయరు సమావేశానికి హాజరై, దవళేశ్వరం వెడతారు.

డిసెంబర్ 11వ తేదీన ముఖ్యమంత్రి రంపచోడవరం, గోకవరం, కడియంలను సందర్శిస్తారు. తదుపరి రాజమండ్రిలో సాయంత్రం నాలుగు గంటలకు మునిసిపల్ స్కూలు మైదానంలో కాలనీకి శంకుస్థాపన చేస్తారు. 4-30 గంటలకు సుబ్రహ్మణ్య మైదానంలో శ్రీ రాజారావు పి రాజకీయతో పెర్మింటే ఆదిలోపాయంకు శంకుస్థాపన చేస్తారు. తదుపరి ముఖ్యమంత్రి పిఠాపురానికి వెళతారు. పదునాలు నిండు పెళ్ళి డిసెంబర్ 13 వ తేదీ ఉదయం హైదరాబాద్‌కు వెళతారు.

భోగాపురం సమితిలో కొబ్బరి మొక్కల పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, డిసెంబరు 4—భోగాపురం పంచాయతీ సమితిలోని కొత్తగ్రామాలలో చిన్న రైతులకు, పేద రైతులకు, కూలీల అభివృద్ధి కార్యక్రమాలకింద పర్యవేక్షణ సమితి అధ్యక్షులు శ్రీ కె. వి. స్వామి 1000 కొబ్బరి మొక్కలను పంచిపెట్టారు. వారిలో పెద్దపుంపి హరిజనులు వున్నారు.

సమితిలోని అభ్యుదయ రైతులకు కొబ్బరి రకాలు పెంపకానికై ట్రస్టుకాలక ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

హరిజన దినోత్సవం

భోగాపురం సమితిలోని లంచేరు గ్రామంలో జరిగిన హరిజన దినోత్సవాన్ని పి. డి. ఓ. శ్రీ ఎం. నాగభూషణరావు వర్యవేక్షించారు. సమితి అధ్యక్షులు శ్రీ కె. వి. స్వామి, డాక్టర్ ఎ. జగన్నాథరావు ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంప్లాయీస్ అధ్యక్షులు శ్రీ కె. ఎస్. రావు హరిజనులకు వస్త్రాలు పంచి పెట్టారు. నేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు మందులు, టానిక్కులు ఇచ్చారు. హరిజనుల అభివృద్ధికి సమితి చేపట్టిన కార్యక్రమాలను శ్రీ స్వామి వివరించారు. హరిజన బాలురకు పాలు, బిస్కెట్లు పంచి పెట్టారు.

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం సప్తమ మహాసభలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, డిసెంబరు 4— ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం సప్తమ మహాసభలు ప్రఖ్యాత కవి శ్రీ ఆంధ్ర అధ్యక్షతనను విజయనగరంలో జనవరి 9, 10, 11 తేదీలలో జరుగనున్నవి. పుర ప్రముఖులతో ఒక ఆహ్వానసంఘం ఏర్పడింది. మహాసభలను ఇదివ్రదంగా జరపడంకోసం ఆహ్వాన సంఘం వారు పన్నాలు చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రం నలుమూలలనుంచేకాక, రాష్ట్రేతర ప్రాంతాలనుంచి కూడా పలువురు అభ్యుదయ రచయితలు ఈ సభలలో పాల్గొంటారు. అందరూ కలసి మహాసభల విజయానికి దోహదపడవలసిందిగా ఈ ఆహ్వాన సంఘం రచయితలను, వ్రజలను అర్థిస్తోంది. ఆహ్వానసంఘం గౌరవార్యక్షులు శ్రీ పి.వి.జి. రాజు, అధ్యక్షులు శ్రీ మానాప్రగడ శేషయ్య, కార్యదర్శి శ్రీ డి. రామారావు.

ఒంగోలు జిల్లా సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల సంఘం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, డిసెంబరు 4—సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

ఆ సమావేశంలో మూడవ పంచవర్షప్రణాళికకు ఈ కింది కార్యక్రమాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు డాక్టర్ ఎస్. కె. జానకి రామరాజు, ఉపాధ్యక్షులు: డాక్టర్ జి. కోటేశ్వరరావు, కార్యదర్శి: డాక్టర్ కె. నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శి: డాక్టర్ సోమసుందరం, కోశాధికారి: డాక్టర్ పి. వెంకటరావు.

తాత్కాలిక సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల సర్వీసులను క్రమబద్ధం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

మహాచివ్వాధి నిరోధక కార్యక్రమం

ప్రకాశం జిల్లాలో గత వారంలో ఒక వారం రోజులపాటు గ్రామాలలో మశూచి వ్యాధి నిరోధిత ఆరోగ్యశాఖ కార్యకర్తలు కొనసాగించినట్టు జిల్లా, పశుమార శాఖ ఉద్యోగి శ్రీ బి. సత్యనారాయణ తెలియచేశారు. జిల్లాలో ఒక్క మశూచివ్యాధి పోకిక కేసుకూడా కనుగొనలేదని ఆయన చెప్పారు. తిరిగి ఈ నెల 5 నుంచి 16వ తేదీవరకు తిరిగి నిరోధిత కార్యక్రమం కొనసాగించడానికి నిర్ణయించినట్టు కూడా ఆయన తెలియజేశారు.

కుటుంబనియంత్రణ పునశ్చరణ శిబిరాలు

ఒంగోలు జిల్లాలోని రాజాంగారు పాలెం, గుండుపాలెం, ఓబిరేపు, కంభం పాడు గ్రామాలలో కుటుంబ నియంత్రణ పునశ్చరణ శిక్షణ కేంద్రాలను గత నెలలో నిర్వహించారు.

ఈ కేంద్రాలకు మొత్తం 260 మంది గ్రామ నాయకులు, మత్స్యకారులు హాజరయ్యారు.

కాకినాడ, డిసెంబరు 4—గత శనివారం నాడు ఒక సినిమా థియేటర్‌లో దాదాపు ప్రేక్షకులు సెకండ్ అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ డి. వి. రమణమూర్తి అరుగురికి వారం రోజుల చొప్పున

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

బహిరంగ వేలం నోటీస్

కాకినాడ ఫారెస్టు డివిజనులో 1974-75 లీజు యూనిట్లు (మామిడి, పండుదినుసు, మరియు విల్లర ఫలసాయములు)

పాటలు, కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారిచేగాని, వారి అనుమతి పొందిన వెనుక నిచేగాని కాకినాడలోయున్న వారి కార్యాలయపు ఆవరణలో 10-12-74 వ తేదీ ఉదయం 11-00 గంటలకు మొదలుకొని బహిరంగముగా వేలము వేయబడును.

వివరములు, కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారిగారి కార్యాలయమునుండి స్వయముగాగాని వ్రాత మూలకముగాగాని పొందవచ్చును.

ఎస్. ఎమ్. మదార్ సాహెబ్,
కాకినాడ. 28-11-74 } జిల్లా అటవీ శాఖాధికారి

797/Advt/74 30-11-74

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వైద్య మరియు ఆరోగ్య కార్యాలయము, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, ఖమ్మం.

నోటీసు

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఖమ్మంజిల్లాలో తాలూకా అనుఎత్రులలో ఈ క్రింది ఆహార పదార్థములను 1975-76 సంవత్సరమునకు అందించుటకుగాను సీల్డు టెండర్లు ఇవ్వవలసినదిగా కోరబడుచున్నారు. టెండర్లు ది. 6-1-75 సోమవారం మధ్యాహ్నము 2-00 గంటల లోపల చేరవలయును.

1. ప్రొటీన్లు మరియు అయిల్,
2. పాలు, పెరుగు, మీగడ,
3. రొట్టె, డబుల్ రొట్టె బిస్కట్లు,
4. మాంసము, గ్రుడ్లు, చేపలు, కోళ్ళు,
5. కూరగాయలు,
6. పండ్లు,
7. బొగ్గు, మరియు కిరోసిన్,
8. బస్సు.

టెండర్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి సమక్షములో 21-1-75 తేదీ సాయంత్రం 5-00 గంటలకు తెరువబడును. టెండర్లు నిర్ణయించిన ఫారములో దాఖలు చేయవలసి వుంటుంది. ఫారములను పొందుటకు 5/- రూపాయలు (ఐదు రూపాయలు) చలాన ద్వారా జమకట్టి పైన పేర్కొనిన ఆఫీసునుండి పొందవచ్చును. అన్ని వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

డాక్టరు కిషనరావు సోనేకరు,
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి,
ఖమ్మం జిల్లా.

801/Advt/74 — 30-11-74

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

కంకిపాడు పంచాయతీ సమితికి ఈ క్రింది సుదిహరించిన అల్లోపతి మందులు సమితిలోని ఎదునైదు డిస్పెన్సరీలకు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 16-12-74 వ తేదీ సా॥ గం॥ 4-00ల వరకు సీకరింపబడును. సవివరు టెండర్లు అదే రోజు సాయంత్రము గం॥ 4-30 లకు బి. డి. ఓ. గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని, హాజరైన టెండరు దార్ల సమక్షములో తెరువబడును.

1.	టి.ఆర్. బెన్జాయిన్	500	ML
2.	టి. ఆర్. అయోడిన్	500	ML
3.	కాటన్	1	lb
4	ఎ. పి. సి. టాబ్లెట్లు	100	
5	బోరిక్ ఆసిడ్ పౌడర్	1	lb
6	జెల్లోనా ప్లాస్టర్	1	sq ft
7.	గజ్జాల్	1	lb
8	సల్ఫాగనైడిన్ టాబ్లెట్లు	100	
9.	ఫినాయిల్	500	ML
10.	డెట్టాల్	500	ML

(సం) పి. వి. రమణరావు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు
పంచాయతీ సమితి కంకిపాడు.

టెండరు నోటీసు

తెనాలి మునిసిపాలిటీ

Roc. No. 6192/73 ఎ2
Dt. 29-11-74

తెనాలి మునిసిపాలిటీకి సిమెంటు బెంచీలు సప్లయి చేయుటకుగాను 20-12-74 సాయంత్రము 4 గంటలకు టెండర్లు పిలువబడుచున్నవి.

సవివరు టెండర్లు అదే రోజు సాయంత్రము గం. 4-30 కు ముగుసమలకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును.

టెండరు షెడ్యూలు 19-12-74 తేదీలోపల సాయంత్రము 3 గంటలకు రు. 5-00 లు మునిసిపల్ లైబ్రరీలో చెల్లించి పొందవలెను.

టెండరు దాఖలుచేయుగోరువారు రు. 30/- లను మునిసిపల్ లైబ్రరీలో 20-12-74 వ తేదీనాటి ఆ తరువాత ముందుగా డిపాజిట్ చెల్లించవలెను.

ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసులో పొందవచ్చును. ఇట్లు

(సం) ఎస్. బాలకృష్ణారావు
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు
తెనాలి మునిసిపాలిటీ. తెనాలి.



"దేవదాసు"లో కృష్ణ

అనిల్ ప్రొడక్షన్ తొలి చిత్రం

అనిల్ ప్రొడక్షన్స్‌వారు ఎన్. టి. రామారావు నాయకులుగా, యావద్భారత ఖ్యాతి నార్జించిన విఖ్యాత దర్శకులు—శ్రీతాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో నిర్మాణానికి పూనుకున్న చిత్రం ప్రొడక్షన్ నెం-1 కు వాహిని స్టూడియోలో నిర్మాణ కార్యక్రమానికి నాంది జరిగింది.

ఈ ప్రారంభోత్సవంలో—విజయా-వాహిని అధినేత శ్రీ నాగిరెడ్డిగారు కెమెరా స్విచ్ ఆన్ చెయ్యగా, శ్రీ కోటన్‌బాబుతొలి దృశ్యానికి క్లాప్‌కొట్టారు. ఎన్.టి. రామారావు—శాంతి చిహ్నం అయిన తెల్లపావురాన్ని గగన వీధుల్లోకి ఎగరవేసే తొలి దృశ్యం చిత్రీకరింపబడింది.

ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మింపబడుతున్న ఈ చిత్రంలో ఎన్.టి. రామారావు, జమున, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి, చిట్టిబాబు, మాడా, రోజారమణి, జయసుధ, రత్న మొదలైనవారు ప్రధాన భూమికలు [illegible] అర్హతలువున్న ఒక కొత్తనటుని పరిచయం చేస్తున్నారు.

మాటలు: ఛమిడిపాటి. కెమేరా: ఎస్. వెంకటరత్నం, సంగీతం: టి. చలపతిరావు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: టి. ప్రకాశరావు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: టి. ఎల్. వి. ప్రసాద్. విడుదల: అంధ్ర—తారక రామా, నైజాం—శ్రీ తారకరామా, సీడెడ్—నవభారత్.

పగ్గి

రాజీ. రాకేష్ రోషన్. బిందు. రంజిత్. జోగీందర్. మమ్మీలు నటించిన అషా ఇంటర్నేషనల్‌వారి ఈస్ట్‌మన్ కలర్ క్రయిం చిత్రం. దర్శకుడు సి. వి. డీషీత్. ఈ నెల ఏడవ తేదీన రాశ్రీ పిక్చర్స్ వై. లి. ద్వారా ఆంధ్రలో విడుదల. లక్ష్మీ ప్యారే ఈ చిత్రానికి సంగీత సారథులు



"దేవుడుచేసిన పెళ్ళి"లో శోభన్‌బాబు, శారద

శ్రీ ఎన్. టి. రామారావుకు గుంటూరులో ఘనసన్మానం

విశాలాంధ్రలోని ఎన్. టి. ఆర్. అభిమాన సంఘాలవారందరు ఏకమై, డిసెంబరు తొమ్మిదవ తేదీన గుంటూరు పట్టణంలోని ముఖ్యప్రాంతాలలో శ్రీ ఎన్. టి. రామారావును అలంకరించిన రథంపైన ఊరేగించి, ఘనంగా సన్మానింపనున్నారు నూరు కారులు, లారీలు, నూరు ఎడ్లబండ్లు, రెండువందల సైకిల్ రిక్షాలు వాగ్గానే ఆ ఊరే లవులో మేళతాళాలు, లంబాడీల నృత్యాలు, పులి ఆటలు, కోలాటాలు ప్రత్యేక కార్షణలుగా వుంటాయి.

ఎగటిపూట నగర వీధులలో జరిగే ఆ ఉత్సవాన్ని, వేడుకలను రాష్ట్రమంతా పిక్చర్స్‌వారు తీస్తున్న నిర్మిస్తున్న "కథానాయకుడు కథ" చిత్రానికిగాను చిత్రీకరించనున్నారు.

యథార్థంగా జరిగే ఈ సన్మాన వేడుక "కథానాయకుడు కథ" చిత్రానికి సంబంధించినది లక్ష రూపాయలు సంపాదించాలనే పట్టుదలతో ఎల్లప్పుడు చేరుకున్న పల్లె టూరు రామయ్య—హోటల్ సర్వర్యయ్యాడు. అటుపై రిక్షా తొక్కాడు. దైవ లీలగా గొప్ప సినీనటుడ్డి సిరితోపాటు ప్రజా హృదయాలను చూరగొన్నాడు ఆ సందర్భాన్ని పురస్కరించుకొని అభిమాన సంఘాలవారందరు ఏకమై రామయ్యను సన్మానిస్తారు.

ఈ షూటింగులలో శ్రీ ఎన్. టి రామారావు చిత్ర కథానాయకుడు రామయ్యగా, విశాలాంధ్రలోని ఎన్ టి ఆర్. అభిమాన సంఘాలవారు వాగ్గొంటారు.

1975 ఫిబ్రవరి 21 వ తేదీన విడుదల చేయాలని ఈ చిత్ర నిర్మాత శ్రీ కె. దేవీ వరప్రసాద్ సంకల్పించారు శ్రీ డి. యోగానంద్ దర్శకత్వంలో పూర్తికావచ్చిన ఈ చిత్రంలో శ్రీ ఎన్ టి రామారావు, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, రాజబాబు, అల్లు రామలింగయ్య, వాణిశ్రీ, భారతి, శ్రీవిద్య, జి. వరలక్ష్మి, పండరీ బాయి, రమాప్రభ, చాయాదేవి మున్నగు తారలందరు నటిస్తున్నారు

"ఎవరికివారే యమునాతీరే"లో రాజబాబు, రోజారమణి

బొగ్గులబస్తాలకింద దాచి బియ్యం అక్రమరవాణా

నెల్లూరు జిల్లాలో పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 4— నూరు బొగ్గులబస్తాలకింద లేదా 75 బస్తాల బియ్యాన్ని తమిళనాడుకు అక్రమంగా రవాణా చేస్తున్న ఒక లారీని నిఘా విభాగం అధికారులు నవంబర్ 27 వ తేదీన నెల్లూరు జిల్లాలో అక్కడి పేట సమీపంలో అడ్డగించి లారీలోనుంచి 12 400 రూపాయలు విలువచేసే బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. లారీ డ్రైవరును అరెస్టుచేసి అతనిపై కేసు రిజిస్టర్ చేశారు.

మరునాడు నిఘా విభాగం అధికారులు ఎముకల బస్తాలకింద దాచి తమిళనాడులో కి 15 బస్తాల బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న మరొక లారీని అదే గ్రామంవద్దగర పట్టుకున్నారు. లారీలోనుంచి 2 250 రూపాయలు విలువచేసే బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు. లారీ డ్రైవరు షేక్ సుభాని, లారీ యజమాని కె. చెంచయ్యలను అరెస్టు చేసి, వారిపై కేసుపెట్టారు.

విపణివీథి

బంగారం, వెండి

బొంబాయి, డిసెంబరు 4—

బంగారం స్టాండర్డ్	512-00
వెండి (.999)	1070-00

బెల్లం

అనకాపల్లిలో ఒకటవ రకం	160-00
మూడవ రకం	152-50

వ్యవసాయ భూములపై సీలింగ్ చట్టాల అమలు

ఆంధ్రప్రదేశ్, గుజరాత్ మినహా అన్నిరాష్ట్రాలలో జరుగుతున్నదని రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 4 — ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో మినహా భూ కమతాల గరిష్ఠ పరిమితి చట్టాలను అన్ని రాష్ట్రాలు అమలుచేయడం జరుగుతున్నదని వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. పి. షిండే నేడిక్కడ రాజ్యసభలో తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ చట్టాలను అమలు చేయడం జనవరి నెలనుంచి ప్రారంభం కాగలదని, గుజరాత్ హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వు జారీచేయడంవల్ల ఆ రాష్ట్రంలో ఈ చట్టం ఇంకా అమలుచేయడం జరుగలేదని మంత్రి తెలియచేశారు.

వివిధ రాష్ట్రాలలో భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టాలు వివిధ దశలలో అమలు జరుగుతూ వున్నాయని ఆయన చెప్పారు. చాలమంది స్వచ్ఛందంగానే భూముల వివరాలు ప్రభుత్వానికి తెలియచేస్తున్నారని, ఇతరులు ప్రభుత్వ యంత్రాంగం గైకొన్న కొరవల్ల చేస్తున్నారని శ్రీ షిండే పేర్కొన్నారు.

40 లక్షల ఎకరాల మిగులు భూమి

కొత్త భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టాలు అమలుచేసిన తరువాత దేశంలో 40 లక్షల ఎకరాల పైచిలుకు మిగులు భూమి లభ్యంకాగలదని శ్రీ షిండే తెలియచేశారు.

కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లనుంచి అందిన నివేదికల ప్రకారం ఆ రాష్ట్రాలలో వరుసగా 13 415 ఎకరాలు, 23 660 ఎకరాలు, 21357 ఎకరాలు మిగులు భూమి లభ్యమైనదని తెలియజేస్తున్నదని ఆయన చెప్పారు.

లభ్యమైన మిగులు భూములలో కేరళలో 2.005 ఎకరాలు మాత్రమే పంచిపెట్టడం జరుగగా, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో వరుసగా 7 080 ఎకరాలు, 9.374 ఎకరాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని శ్రీ షిండే పేర్కొన్నారు.

రాష్ట్రంలో నూనె విత్తనాల అభివృద్ధి

మంత్రి శ్రీ చొక్కారావు ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 4—రాష్ట్రంలో నూనె విత్తనాల అభివృద్ధికి తగిన నూతన చర్యలు చేయవలసిందని మొన్న ఇక్కడ జరిగిన రాష్ట్ర నూనె విత్తనాల సంఘం సమావేశానికి అధ్యక్షతవహిస్తూ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జె చొక్కారావు సంఘం సభ్యులను కోరారు.

నూనె విత్తనాల అభివృద్ధికి తీవ్రమైన కృషి జరగవలసిందని, రైతులకు సప్లయి చేసే విత్తనాలు నాణ్యమైనవిగా వుండేటు చూడవలసిందని ఆయన వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు.

అమ్మదువు విత్తనాల ఉత్పత్తిని సమీక్షిస్తూ మంత్రి, విత్తనాల ఉత్పత్తిలో వ్యవసాయశాఖ రైతులకు సాంకేతిక సలహాలను అందచేయాలరని అన్నారు.

వ్యవసాయశాఖ డైరెక్టరు సంఘం కన్వీనరు అయిన శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్ అరుణ అమ్మదువు విత్తనం అన్నింటిలోకి చాలా శ్రేష్ఠమైనదని అన్నారు

చెక్ ప్రధాని

న్యూఢిల్లీ, డిసెంబరు 4— చెకోస్లొవాకియా ప్రధాని స్ట్రాగల్, ఆయన సతీమణి విన్న లోకసభ కార్యక్రమాలను తిలకించారు.

స్పెషల్ బాక్ లోనుంచి వారిరువురు కార్యక్రమాలను చూశారు.

కిస్టగౌడ్, భూమయ్యల మరణశిక్ష రద్దుకు విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 4 — రాజకీయ ఖయిదీలు కిస్టగౌడ్, భూమయ్యలకు విధించిన మరణ శిక్షలను రద్దుచేయవలసిందని జిలా బొరహక్కుల సంఘం అధ్యక్షుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బ్రిస్బేన్ టెస్టులో ఆస్ట్రేలియా గెలుపు

బ్రిస్బేన్, డిసెంబర్ 4 — ఇంగ్లండ్ జట్టును 166 పరుగుల తేడాతో ఓడించి ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో ఆస్ట్రేలియా నేడు గెలుపొందింది.

ఫాదర్ దేవయ్య మెమోరియల్ టోర్నమెంట్స్

విజయవాడ, డిసెంబర్ 4—1974 ఫాదర్ దేవయ్య మెమోరియల్ టోర్నమెంట్స్ వివరాలు:

బాస్కెట్ బాల్ మద్రాసు లయోలా కళాశాల ఆంధ్ర లయోలా కళాశాలను 116-87 స్కోరుతో ఓడించింది.

టేబుల్ టెన్నిస్ సింగిల్స్: కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజికి చెందిన నవీన్ సర్దేవ్. వై. ఏ. వి. ప్రసాద్, రాజమండ్రి ప్రభుత్వ కళాశాలకు చెందిన ఏ. మురళీధరరావు. ఆంధ్ర యూనివర్సిటీ కాలేజికి చెందిన శ్రీరాములు లీగ్‌లో ప్రవేశించారు. లీగ్ మ్యాచిలో నవీన్ సర్దేవ్ గెలుపొందాడు. రన్నర్ అప్‌గా మురళీధరరావు వచ్చాడు.

డబుల్స్ పోటీలో నవీన్ సర్దేవ్, వై. ఏ. వి. ప్రసాద్‌లు 3-0 స్కోరుతో శ్రీరాములు, నాగేంద్ర కిషోర్‌లపై గెలుపొందారు.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 లో

భాస్వరామ్లము ఎందుచేత హెచ్చు పాళ్లలో వుందో తెలుసా?

మీరు పండించే వరి, వేరుశెనగ, పప్పుదినుసులు మరియు యితర పైరులు ఆరోగ్యవంతంగా పెరిగి అధిక దిగుబడినిచ్చేందుకు!

వేరుశెనగ, పప్పు దినుసులు, కూరగాయల పైరులు భాస్వరామ్లమును ఎక్కువ మోతాదులలో తీసుకుంటాయి. శ్రేష్ఠమైన గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును హెచ్చు పాళ్లలో కలిగివుంది. ఇందులోని భాస్వరామ్లము అంతా నీటిలో కరుగుతుంది. కనుక మీరు పండించే ఈ పైర్లు ఎక్కువగా కావలసిన భాస్వరామ్లమును సులభంగా గ్రహిస్తాయి. మరి, వరి తదితర పైర్లకు గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 దమ్ములోగాని ఆఖరి దుక్కిలోగాని వాడుటకు శ్రేష్ఠమైన ఎరువు.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును ఎక్కువ పాళ్లలో కలిగి వుండటం చేత, భాస్వరామ్లము లోపించిన నేలలలో లేక నత్రజని ఎక్కువ పాళ్లలో వున్న ప్రాంతాల్లో, వరి పైరుకు దమ్ములో వాడేందుకు చాల అనువైనది.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో పొటాషియం కూడ ఉంది.





మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి: వీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.

గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి: గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది. కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీనివలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.



చేనుకు చేవ, రైతుకు రొక్కం—
గ్రోమోర్

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి:

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003

AIYARS-CF. 428 TL

ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని నల్గొండ జిల్లాలో నేరేడచర్ల గ్రామం ఉన్నది. ఈ చెనుకబడిన ప్రాంతంలో నివశించేయటం కావటం మన లక్ష్యం. 45 లక్షల రూపాయల పెట్టుబడితో శ్రీ రామా స్ట్రా బోర్డు ప్రైవేట్ లిమిటెడ్ వారు ఉసరతోను, సున్నపు రాయితోను, సాలీనా 2000 మెట్రిక్ టన్నుల స్ట్రా బోర్డును తయారుచేయుటకు పరిశ్రమ పెట్టారు. ఇది ఇండస్ట్రియల్ ప్యాకింగ్ మెటీరియల్‌గాను, సూట్‌కేసులు, ఫైలు ప్యాడ్‌ల తయారీకి ఉపయోగపడుతుంది. ఈ పథకంవల్ల 150 మందికి ప్రత్యక్షంగాను, అనేకమందికి పరోక్షంగాను ఉపాధి ఏర్పడుతుంది. ఈ ప్రాంతంలో పారిశ్రామికీకరణకు ఈ పథకం ఉత్తేజం కలిగించగలదు.

నేటి ఉదయం గం. 11-00 లకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు ఈ పథకానికి శంఖుస్థాపన చేస్తున్నారు. రాష్ట్ర ఎక్సయిజ్, గనులు, ఆగ్రో ఇండస్ట్రీస్ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి గారు అధ్యక్షత వహిస్తారు.

శ్రీ రామా స్ట్రా బోర్డు ప్రైవేట్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్ వారి సహాయంతో ఏర్పడినసంస్థ.

నేడు-

ఒక గ్రామం మేల్కొంటున్న రోజు,
పారిశ్రామికాభివృద్ధికి అది
పునాది వేసుకుంటున్న సుదినం



kalbalanidc/5/74

STUDIO Roopkala

శ్రీవెంకటేశ్వర సమర్పించు సప్తగిరి ప్రొడక్షన్స్

జీవితాశయం

2 వ వారం



దర్శకత్వం
కమలాకర కామేశ్వరరావు

నిర్మాతలు:
వై. నరసింహస్వామి
కె. చెనవీరప్ప

ఆంధ్ర: నీలేష్ విజయ పిక్చర్స్
సైదాం: విజయ సురేష్ పిక్చర్స్

బొంబాయిలో అరెస్టు అయిన దొంగ 20 రూపాయల నోట్ల ముఠా

పంద రూపాయల నోట్లు కూడా ముద్రించినట్టు వెల్లడి

బొంబాయి డిసెంబర్ 4—దొంగ పంద రూపాయల నోట్లను కూడా ముద్రించి చెలామణిలో పెట్టినట్టు మొన్న నగరంలో పట్టుబడిన ఒక ముఠాలోని నలుగురు చెప్పారు.

20 రూపాయల నోట్లను ముద్రించి చెలామణిలో వుంచిన నేరంపై ఆ నలుగురిని పోలీసులు మొన్న ఇక్కడి అరెస్టు చేశారు.

రిజర్వు బ్యాంకి గవర్నర్ సంతకం, అశోక స్తంభంతోపాటు పెక్కు గ్లాసులు, 20 రూపాయల విలువగల 600 దొంగ నోట్లను ముఠా అరెస్టు అయినవారి పోలీసులు స్వాధీనపర్చుకున్నారు.

కడచిన మూడు నెలలుగా ఈ ముఠా పనిచేస్తున్నదని, వేలాది నోట్లు చెలామణిలో వున్నట్టు భావించబడుతున్నది.

అసిస్టెంట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్

హైదరాబాదు. డిసెంబరు 4— 1973 జనవరి ఒకటినాటికి ఎట్టి అంతరాయం లేకుండా రెండేళ్ళ సర్వీసుచేసిన అసిస్టెంటు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసే సందర్భంగా, ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (ఆంధ్ర) గత శనివారంనాడు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌ను కలుసుకొని వినతిపత్రం అందజేసింది.

రెగ్యులరైజేషన్ జాబితాలో వున్న అధ్యాపకుల హోదాలను డిపార్టుమెంటులో గల సీనియారిటీని అనుసరించి నిర్ణయించాలని వినతి పత్రంలో ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి విజ్ఞప్తిచేశారు.

శ్రీకాశవాణి

శుక్రవారం డిసెంబరు 6

విజయవాడ

ఉ॥ 7-15 గాంధిమార్గం. 7-25 సుబ్బ సంగీత్. 7-45 సంగీతశిక్షణ. 8-20 హైదరాబాద్‌వలె మ॥ 11-45 ఉత్తర పాఠమిక పాఠశాలలకు-ఎత్తుకుపైయెత్తు-నాటిక. 12-05 వై. సుబ్రహ్మణ్యం: వేణువు. 12-40 కార్మికుల కార్యక్రమం. 1-20 చిత్రతరంగిణి. 1-30 తరుణీమందలి స్త్రీల కార్యక్రమం. సా॥ 5-30 వై. సుబ్రహ్మణ్యం: వేణువు. 7-45 యువవాణి లలితసంగీతం. 8-15 పురవేదిక. 8-30 యువవాణి. 9-30 దక్షిణ ప్రాంత సంగీత కచేరీ.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-25 సంగీతమధుర. 7-45 చిత్ర సీమ. 8-20 మేడూరి నరసింహారావు: వీణ. మ॥ 12-05 మేడూరి నరసింహారావు: వీణ. 12-30 హిందీపాఠం. 12-40 కార్మికుల కార్యక్రమం. 1-10 చిత్రసీమ. 1-30 తరుణీ మందలి స్త్రీల కార్యక్రమం. 1-50 వాతావరణ సూచన. సా॥ 5-30 విజయవాడవలె. 6-30 మందారమాల. 6-55 మాటామంచి. 7-15 గ్రామసుల రేడియో గోష్ఠి. 7-40 నేద్యసమాచారం. 7-45 చిత్రసీమ. 8-15 చిత్రగీతంవలెను. 8-30 లలిత సంగీతం: కె. శేషూబాయి. 8-45 నాటిక. 9-15 లయ విన్యాసం. 9-30 దక్షిణప్రాంత సంగీత కచేరి.

మద్రాసు—ఎ

ఉ॥ 6-35 గాంధి అంజలి. 7-45 చిత్ర గానం. 8-00 వి. వి. రామనీ. టి.సి. లక్ష్మణన్, మ॥ 12-02 వేణువు. 12-50 మెల్లిశై. 1-00 స్త్రీలకు. 1-30 కాంచీపురం సి. శె. ఎల్లప్ప: నాదస్వరం. 2-30 టి. సుందరేశ్వరన్. 3-00 వయోలిన్. సా॥ 5-00 విశ్రామసంగీతం. 8-00 నాటిక. 8-15 శెంధిల్. 8-30 ప్రసంగం. 9-00 ఆంగ్లంలో వార్తలు. 9-15 ఆకాశవాణి బృందగానం ఎల్లుపాడువమే. 9-30 ఎమ్.టి. గౌరీకుమారి వీణ. 10-30 చిత్రగానం.

విజయలక్ష్మీ మూవీస్

అ మ్మ మ న సు

చిత్రము విజయవంతంగా ప్రదర్శింపబడుచున్న సందర్భంగా 8-12-74 ఆదివారం విజయవాడ, మధు గార్డెన్సులో లలితసంగీతం మరియు అన్ని రకముల వాయిద్య పోటీల ప్రదర్శన జరుపబడును. ఉదయం 9 గం॥లకు ప్రవేశపోటీలు. సాయంత్రం 5 గం॥లకు ఫైనల్స్ పోటీ ప్రదర్శన. వివరములకు:—కమర్షియల్ ఎడ్వర్టయిజింగ్ ఏజెన్సీస్, విజయవాడ-520010

నేడే రా॥ 7-15 గం॥లకు
బ్రహ్మాండమైన ప్రారంభం !

ఖమ్మం, పాకబండగ్రౌండ్స్‌లో

న్యూగ్రాండ్‌సర్కస్

6-12-74 నుండి రోజూ 2 ఆటలు
సా॥ గం. 6-30. రా॥ గం. 9-30 లకు
ఆదివారం మ॥ గం. 3-00 లకు
మ్యాటినీ కూడా కలదు.

అనేక రమ్యాతి రమ్యమైన రంగురంగుల కాంతిలో విశ్వవిఖ్యాతిగాంచిన రష్యన్ కళాకారుల శిక్షణలో తయారైన 200 మంది స్త్రీ, పురుష కళాకారులు. ఇంకా ఆఫ్రికా సింహములు. బెంగాల్ పులులు. ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు మొ॥ 100 పెంపుడు అడవి జంతువులుచేసే బ్రహ్మాండమైన ప్రదర్శనలు అన్ని వయసుల వారికి కనువిందు.

4 ఏనుగులు "శివపూజ" చేయుట
ఒక వింత ప్రదర్శన

SUVARNA

అఖిల భారత పాప్యులారిటీ పోటీ

సహాయమునకు 18 మొదటి బహుమతి: ఒక రాజదూత్ మోటార్ సైకిల్ లేదా మొత్తంగలనమూనా టెలివిజన్ సెట్టు. 2 వ బహుమతి: ఒక టేపు రికార్డరు లేక ఆటోమేటిక్ కెమెరా. 3వ బహుమతి: (100) 'టోయో' జపాన్ హెడల్ 3 బ్యాండ్ ఆల్‌వర్లా ట్రాన్సిస్టరు రరః రు.290/-లో సగం ధర. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది.

5	4	9
10	6	2
3	8	7

ఎంట్రీ ఫీజు లేదు; తెల్లకాగితంపై పై విధముగా తొమ్మిది ఖాళీ గడులను చేసి. 3 (మూడు) నుంచి 11 (పదకొండు) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డంగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తం 21 (ఇరవైఒకటి) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించాలి. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజీ, ప్యాకింగ్, రైల్వే చెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. ఫలితములకొరకు 45 పైసల స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 29-12-74 ఫలితం తేదీ : 30-12-74

Director-KODEK PHILIFS (AJ-21) P.O.Box No. 1686, Delhi-6

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంజనీరింగ్ సర్వీసులో జూనియర్ ఇంజనీర్ (సివిల్) ఉద్యోగమునకు నియామకమునకుగాను దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు : గుర్తింపబడిన యూనివర్సిటీ యొక్క సివిల్ ఇంజనీరింగ్‌లో బి. ఇ. డిగ్రీలో ఫస్టుక్లాసు పొందివుండాలి. లేదా బి. ఇ. (సివిల్) కు సమానమైన ఏదైనా ఇతర క్వాలిఫికేషన్.

వయస్సు : దరఖాస్తుదారు 32 సంవత్సరములకు మైబడి మరియు 18 సంవత్సరముల లోపు వయస్సు కలిగివుండరాదు. షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలు అభ్యర్థుల నియామకమునకు నిర్ణయించబడిన గరిష్ట వయోపరిమితి ఒకే రకముగా 5 సంవత్సరములు పెంచబడును.

నియామకము పూర్తిగా తాత్కాలికమైనది మరియు ఏ కారణము చూపకుండానే నోటీసు లేకుండానే తొలగింప బడవచ్చు. ఉద్యోగముయొక్క జీతపు స్కేలు : రు. 375-25-650 అపైన అనుమతించబడు మామూలు అలవెన్సులు. స్వయముగా లేదా 50 పైసల స్టాంపు అంటించబడిన స్వంత చిరునామా కలిగిన కవరు చీఫ్ ఇంజనీర్(సివిల్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ సౌధ, ఎస్ బ్లాక్, హాల్ నెం. 113, హైదరాబాదు-500049 వారి కార్యాలయమునకు పంపినగాని దిగ్విజయపూర్వమైన దరఖాస్తు ఉచితంగా పొందబడును. అభ్యర్థులు హైదరాబాదులో జరిగే ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులపైన హాజరు కావాలి

దరఖాస్తు చీఫ్ ఇంజనీర్ (సివిల్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్‌సౌధ హైదరాబాదు-500049 వారికి 1-1-1975 తేదీనాటికి లేదా అలోపుగాని చేరాలి దరఖాస్తు కవరుపైన "జూనియర్ ఇంజనీర్ (సివిల్) ఉద్యోగమునకు దరఖాస్తు" అని వ్రాయాలి.

చీఫ్ ఇంజనీర్ (సివిల్)

Printed and Published by K.L.N. Prasad at Andhra Printer Ltd., Vijayawada-10. Editor Narla Venkateswara Rao

రేపే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

ఈ దిగువ కేంద్రములలో

అలంకార్ థియేటర్	—	విజయవాడ
మేనక ఎ/సి	—	విజయవాడ
ఊర్వశి ఎ/సి 70 ఎమ్.ఎమ్.	—	విజయవాడ
వెంకటేశ్వర ఎ/సి థియేటర్	—	విజయవాడ
లిబర్టీ థియేటర్	—	గుంటూరు
హరిహర మహల్	—	గుంటూరు
సంగీత్ థియేటర్ ఎ/సి	—	విశాఖపట్నం
మనోరమ థియేటర్	—	విశాఖపట్నం
ఊర్వశి థియేటర్ ఎ/సి	—	రాజమండ్రి
జయశ్రీ టాకీస్	—	రాజమండ్రి
వెంకటేశ్వర టాకీస్	—	కాకినాడ
థియేటర్ స్వప్న ఎ/సి	—	కాకినాడ
శ్రీనివాస మహల్	—	నెల్లూరు
శ్రీరామ్ ఎ/సి	—	నెల్లూరు
యస్. పి. యస్. థియేటర్	—	విజయనగరం
న్యూ పూర్ణా థియేటర్	—	విజయనగరం
వేదరాజ్ థియేటర్	—	ఏలూరు
వెంకటేశ్వర టాకీస్	—	ఏలూరు
శ్రీ సత్యకృష్ణ ప్యాలెస్	—	భీమవరం
నటరాజ్ థియేటర్	—	భీమవరం
శ్రీ రత్నా టాకీస్	—	తెనాలి
రామకృష్ణా టాకీస్	—	తెనాలి
రాధిక థియేటర్	—	మచిలీపట్నం
శ్రీ వెంకటేశ్వర థియేటర్స్	—	గుడివాడ
శ్రీనివాస మహల్	—	శ్రీకాకుళం
శ్రీ సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్	—	అనకాపల్లి
శ్రీ వెంకటేశ్వర డీలక్స్ థియేటర్	—	అమలాపురం
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	—	తణుకు
శ్రీ వెంకట్రామా థియేటర్	—	తాడేపల్లిగూడెం
శ్రీ బాలకృష్ణ సూపర్ డీలక్స్	—	ఒంగోలు
శ్రీనివాస డీలక్స్	—	ఒంగోలు
గజలక్ష్మి ప్యాలెస్	—	పాలకొల్లు
రహమతీయ పిక్చర్ ప్యాలెస్	—	కడప
శ్రీరామ ఎ/సి 70 ఎమ్. ఎమ్.	—	కర్నూలు
రామరాజ్ టాకీస్	—	తిరుపతి
సంగమ్ థియేటర్	—	బళ్ళారి
శ్రీ రఘువీర టాకీస్	—	అనంతపురం
ఉషా టాకీస్	—	మదనపల్లి
శ్రీ చంద్రశేఖర పిక్చర్ ప్యాలెస్	—	నంద్యాల
శ్రీ వెంకటేశ్వర డీలక్స్ థియేటర్	—	చిత్తూరు
బసంత్ టాకీస్	—	హైదరాబాద్
కామ్	—	హైదరాబాద్
ప్రశాంత్ ఎ/సి	—	సికిందరాబాద్
అలంకార్ థియేటర్	—	వరంగల్
సరోజ్ టాకీస్	—	వరంగల్
నటరాజ్ థియేటర్	—	కరీంనగర్

తదుపరి మార్పు

విజయ్ సినిమా — నిజామాబాద్ 13-12-74 నుండి
వెంకట లక్ష్మి టాకీస్ — ఖమ్మంమెట్టు 14-12-74 నుండి

కృష్ణ సమర్పించు శ్రీవిజయకృష్ణమూవీస్
విజయనిర్మల నటించిన 100 వ చిత్రం

దేవదాసు

సినిమాసాగరుల ఊహకందని కళాఖండం
స్వీయదర్శకత్వంలో
విజయనిర్మల



నిర్మాత: యస్.పరమానంద్ సహనిర్మాత: యస్.రవికుమార్ శ్రీఫిలింస్

గమనిక:— విజయవాడ — ఊర్వశి 70 mm A/c థియేటర్‌లో
ఉదయం ఆటలు మాత్రమే.
విజయవాడ—ఊర్వశి మరియు కర్నూలు — శ్రీరామ థియేటర్లలో 70 ఎమ్. ఎమ్. సైజులో ప్రదర్శింపబడును